

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 24-03-2025 | సంపుటి - 22 | సంచిక - 330 | రూ : 4 | పేజీలు: 8




## హుజూర్‌నగర్ నుంచే సన్నబియ్యం పంపిణీ

• మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నేరేడుచర్ల : సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఉగాది రోజు సన్నబియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించనున్నారని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రకటించారు. ఆదివారం పాలకవీడు మండలం జాన్‌పహాడ్ దర్గాలో మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కుటుంబసభ్యులతో కలిసి నిర్వహించిన కందూరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఇదే మండలంలోని దక్కన్

తరువాయి 2లో

## భద్రాచలం బ్రహ్మోత్సవాలకు రండి

* సీఎంను ఆహ్వానించిన మంత్రి సురేఖ, ఆలయ అధికారులు

హైదరాబాద్: శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహించనున్న తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, భద్రాచలం దేవస్థానం అధికారులు, అర్చకులు ఆహ్వానించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల

తరువాయి 2లో



## పరేషాన్ లేకుండా.. రిజిస్ట్రేషన్!

* పాస్‌పోర్టు తీరులో.. సమీకృత విధానంలో..
* కీలక సంస్కరణలకు సన్నద్ధం
* తొలుత హైదరాబాద్‌లో ప్రారంభం

హైదరాబాద్: ఆస్తుల రిజిస్ట్రేషన్లు మరింత వేగవంతంగా.. పారదర్శకంగా.. సరళ తరంగా చేయడంతో పాటు, ఆదాయం పెంపు లక్ష్యంగా కీలక సంస్కరణలకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ సిద్ధమవుతోంది. ఈ మేరకు సమీకృత (ఇంటిగ్రేటెడ్) కార్యాలయాల ఏర్పాటుకు కార్యాచరణను రూపొందిస్తోంది. పాస్‌పోర్టు జారీ తరహాలో త్వరలో అందుబాటులోకి తేనున్న ఈ విధానంలో.. ఇక ఆస్తి కొనుగోలు చేశాక రిజిస్ట్రేషన్‌కు ఎక్కడో దూరంలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదు. గంటల తరబడి వేచిచూడాల్సిన, ఒకే సబ్‌రిజిస్ట్రార్ వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండదు. ఆ కార్యాలయంలో ఎవరు అందుబాటులో ఉంటే వారు రిజిస్ట్రేషన్ పూర్తిచేస్తారు.

తరువాయి 2లో





## అన్న క్యాంటీన్లకు రూ.కోటి విరాళం

• చంద్రబాబుకు అందజేసిన డా.శాంతారావు నార్నే

అమరావతి: అన్న క్యాంటీన్లకు ప్రముఖ పారిశ్రామికవేత్త, ఏపీ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ ఫౌండర్ ఛైర్మన్ నార్నే రంగారావు

తరువాయి 2లో

## శ్రీవారి ఆలయంలో రేపు వీఐపీ బ్రేక్ దర్శనాల రద్దు

**తిరుమల :** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 30న ఉగాది ఆస్థానాన్ని పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. ఆ రోజు ఉదయం 611 గంటల వరకు ఆనంద నిలయం, బంగారు వాకిలి, ఆలయం లోపల ఉప ఆలయాలు, ఆలయ ప్రాంగణం, పోటు, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితరాలను నీటితో శుద్ధి చేస్తారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఈ కారణంగా 25న వీఐపీ బ్రేక్ దర్శనాలు,





## నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్ల నిర్మాణమే లక్ష్యం

* మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భద్రాచలం పట్టణం : రాష్ట్రంలో వచ్చే నాలుగేళ్లలో పేదలకు 20 లక్షల ఇళ్లను నిర్మించి ఇవ్వడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భద్రాచలంలో రెండో దశలో మంజూరైన 117 రెండు పడక గదుల ఇళ్లను ఆదివారం ఆయన ఎంపీ బలరాంనాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణతో కలిసి ప్రారంభించారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే పేదల ప్రభుత్వమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి రూ.387 కోట్లు మంజూరు చేసిందని వివరించారు. ఉగాది పండుగ లోపు ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని, దశలవారీగా వీటిని అందేలా చూస్తామన్నారు. శ్రీరాముడు కొలువైన భద్రాచలంలో ఈ పథకానికి సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారని, దీంతో రాష్ట్రంలో పేద, మధ్య తరగతి ప్రజల సొంతింటి కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, ఐటీడీఏ పీఓ రాహుల్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీఓ కె.దామోదర్‌రావు, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అవి నోట్ల కట్టలే!

• వీడియోలో స్పష్టంగా కనిపించిన కాలిన కరెన్సీ
• సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పూర్తి నివేదిక
• నాపై కుట్ర జరిగింది: జస్టిస్ వర్మ
• విచారణ జరపనున్న త్రిసభ్య కమిటీ



దిల్లీ: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో అగ్ని ప్రమాదం సందర్భంగా పోలీసులు తీసిన వీడియోలో కాలిన నోట్ల కట్టలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ వీడియోను దిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయకు పోలీస్ కమిషనర్

తరువాయి 2లో



## డాల్ఫిన్లు వచ్చింది అందుకే..!

భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్‌తో సహా నలుగురు వ్యోమగాములను పుడమికి తీసుకొచ్చిన క్రూ డ్రాగన్ వ్యోమనౌక ఫ్లోరిడా తీరానికి సమీపంలోని సాగర జలాల్లో దిగిన అద్భుత దృశ్యం అందరి మదిలో నిక్షిప్తమై ఉంటుంది. సముద్రం నుంచి ఈ వ్యోమనౌకను బయటకు తీయడానికి స్పీడ్‌బోట్లు వచ్చినప్పుడు డాల్ఫిన్లు చేసిన సందడి ఎవరూ మర్చిపోలేరు. అనుకోని అతిథుల్లా వచ్చిన ఈ జీవులు.. క్రూ డ్రాగన్ చుట్టూ డైవ్ చేస్తూ కనువిందు చేశాయి. ఇవి అక్కడికి ఎందుకు వెళ్లాయన్నది ఆసక్తికరంగా మారింది. డాల్ఫిన్లు సంఘ జీవులు. చాలా తెలివైనవి. వీటికి కుతూహలం కూడా ఎక్కువే. ఇవి సముద్రాల్లో నౌకలు కనిపించగానే వాటివద్దకు వచ్చి సందడి చేస్తుంటాయి. కొన్నిసార్లు నౌకలతో పోటీపడుతున్నట్లుగా వాటి ముందు భాగంలో దూసుకెళుతుంటాయి. బుధవారం తెల్లవారుజామున డాల్ఫిన్లు క్రూ డ్రాగన్ వ్యోమనౌక వద్దకు కూడా అదే రీతిలో వచ్చాయి. వీటి విచిత్ర వ్యవహారశైలికి

తరువాయి 2లో

## హుటాహుటిన దిల్లీకి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

2లో

# పరేషాన్ లేకుండా.. రిజిస్ట్రేషన్!

(మొదటిపేజీ తరువాయి)

అవినీతికి ఆస్కారం లేకుండా డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ సమయంలోనే ఏ సబ్‌రిజిస్ట్రార్ వద్దకు వెళ్లాలనే సమాచారం వినియోగదారుడికి తెలుస్తుంది. తొలుత హైదరాబాద్ మహా నగరపాలక సంస్థ పరిధిలో అమలు చేసి.. క్రమేపీ జిల్లాలకు ఈ విధానాన్ని విస్తరించనున్నారు. సంస్కరణలపై ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేసినట్లు తెలిసింది. ప్రభుత్వ ఖజానాకు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (202425) లో సుమారు రూ.14,500 కోట్ల రాబడిని అందించింది. దీన్ని వచ్చే ఏడాదిలో రూ.19 వేల కోట్లకు పెంచే లక్ష్యంతో ఆ శాఖ నూతన పంథాను అనుసరిస్తోంది.

*** ఒక స్లాటు.. రెండుచోట్ల చెల్లుబాటు!**

రాష్ట్రంలోనే అత్యధికంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అధిక సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. పలుచోట్ల సగటున రోజుకు 70100కు పైగా జరుగుతున్నాయి. ఒకేరోజు ఎక్కువ సంఖ్యలో డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ చేయాలంటే సమయం అధికంగా పడుతోంది. అదేసమయంలో కొన్నిచోట్ల రిజిస్ట్రేషన్లు తక్కువగా ఉంటున్నాయి. ఈ క్రమంలో వినియోగదారులకు వేగంగా, పారదర్శకంగా సేవలు అందుబాటులోకి తేనున్నారు. ఇంతవరకు స్థిరాస్తి కొనుగోలుదారులు ఆన్‌లైన్‌లో స్లాట్ నమోదు చేసుకుని డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌కు ఆ ప్రాంత సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్తున్నారు. అక్కడ ప్రాధాన్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేస్తున్నారు. ఆలస్యమైతే అర్ధరాత్రివరకు లేదంటే మరుసటిరోజు కూడా చేస్తున్నారు. కొన్ని కార్యాలయాల పరిధి 3040 కి.మీ. వరకూ ఉంది. ఆయా ప్రాంతాల్లో వినియోగదారులు తప్పనిసరిగా ఆ కార్యాలయానికి రావాల్సి వస్తోంది. ఇక పాస్‌పోర్టు తరహాలో ఒకేచోట రెండు, మూడు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలను ఏర్పాటుచేస్తారు. అక్కడే ఆయా కార్యాలయాలకు చెందిన సిబ్బంది అందుబాటులో ఉంటారు. కొత్త భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రణాళికలు రూపొందించింది. ఇందులోభాగంగా సమీకృత భవనాలు నిర్మించనున్నారు. కొత్తవిధానంలో ఆన్‌లైన్‌లో స్లాట్ నమోదు చేసుకోగానే వినియోగదారుల ఫోన్‌కు సంక్షిప్త సందేశం వస్తుంది. గడువురోజున భూ యజమానులు కార్యాలయ సముదాయానికి చేరుకుంటారు. అక్కడ ఏర్పాటుచేసే స్క్రీన్‌లో రిజిస్ట్రేషన్ ఏ కార్యాలయంలో చేస్తారనే సమాచారం ప్రదర్శిస్తారు. వెంటనే సంబంధిత సబ్‌రిజిస్ట్రార్ వద్దకు వెళ్లి రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకునేలా ఏర్పాట్లు ఉంటాయి.

**కొత్తగా 7 కార్యాలయాలు..**

రాష్ట్రంలో ప్రస్తుతం 144 సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. వీటిలో అత్యధిక రిజిస్ట్రేషన్లు జరిగే రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, సంగారెడ్డి, వరంగల్ జిల్లా రిజిస్ట్రార్ల పరిధిలో రెండేసిచొప్పున మాత్రమే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలున్నాయి. వీటి పరిధిలో కొత్తగా 7 కార్యాలయాలను ఏర్పాటుచేయనున్నారు. ఇవి జిల్లాలవారీగా.. రంగారెడ్డిలో కందుకూరు, మణికొండ; మేడ్చల్ మల్కాజిగిరిలో నిజాంపేట, దుండిగల్, బోడుప్పల్; సంగారెడ్డిలో అమీన్‌పూర్, వరంగల్‌లో తొర్రూరు లేదా మరిపెడల్లో ఏర్పాటు కానున్నాయి.

**రాత్రి 8 వరకు సేవలు..**

హైదరాబాద్ నగరపాలక సంస్థ పరిధిలో రాత్రి 8 గంటల వరకు రిజిస్ట్రేషన్ల సేవలను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఎక్కువ రిజిస్ట్రేషన్లు జరిగే సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో రెండు షిఫ్టుల (ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు.. మధ్యాహ్నం నుంచి రాత్రి 8 వరకు) పద్ధతిని ప్రవేశపెట్టనున్నారు. ఇద్దరు సబ్‌రిజిస్ట్రార్లు, సిబ్బంది కూడా షిఫ్టులకు వేర్వేరుగా ఉంటారు. దీనివల్ల సిబ్బందిపై పనిభారం తగ్గడంతోపాటు వేగంగా సేవలు అందనున్నాయి.

# అన్న క్యాంటీన్లకు రూ.కోటి విరాళం

(మొదటిపేజీ తరువాయి)

జ్ఞాపకార్థం ఆయన సతీమణి డా.శాంతారావు నార్నే రూ.1,00,01,116 విరాళాన్ని అందజేశారు. హైదరాబాద్‌లోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసంలో విరాళం చెక్కును ఆదివారం ఆయనకు అందజేశారు. కూటమి ప్రభుత్వం అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించాక నారా భువనేశ్వరి రూ.కోటి విరాళంగా అందజేసి తనకు స్ఫూర్తిగా నిలిచారని ఈ సందర్భంగా శాంతారావు తెలిపారు. కార్యక్రమంలో రంగారావు కుమార్తె, నార్నే ఎస్టేట్స్ డైరెక్టర్ అడుసుమిల్లి దీప, వైట్ ఫీల్డ్ బయో ఎండీ అడుసుమిల్లి నరేశ్‌కుమార్ పాల్గొన్నారు. "నిజాయతీగా, ఆదర్శంగా జీవితాన్ని గడిపిన నార్నే రంగారావు చనిపోయే ఒక రోజు ముందు కూడా అన్న క్యాంటీన్ విరాళం గురించి భార్యకు గుర్తు చేయడం వారి గొప్ప మనసుకు నిదర్శనం. పేదలకు రూ.5కే అన్నం పెట్టాలనే ఆలోచనకు.. ఇలాంటి వారి మంచి మనసు ఎంతో దోహదం చేస్తుంది. వారికి నా ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు" అని చంద్రబాబు 'ఎక్స్'లో పేర్కొన్నారు.

# అవి నోట్ల కట్టలే!

(మొదటిపేజీ తరువాయి)

సమర్పించగా.. ఆయన దానిని తన నివేదికలో పొందుపరచి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాకు అందించారు. దీనిపై సుప్రీంకోర్టు అసాధారణ నిర్ణయం తీసుకుంది. శనివారం రాత్రి నివేదిక మొత్తాన్ని ఫొటోలు, వీడియోలతో సహా తన వెబ్‌సైట్‌లో పెట్టింది. వెబ్‌సైట్‌లో పెట్టిన ఆ వీడియోలో కాలిన నోట్ల కట్టలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. శనివారమే ఈ వ్యవహారంపై ముగ్గురు న్యాయమూర్తులతో విచారణ కమిటీని సీజేఐ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆ కమిటీ విచారణ సాధ్యమైనంత త్వరలో ప్రారంభం కానుంది. అయితే ఈ కమిటీకి నిర్ణీత గడువేమీ విధించలేదు.

*** నాలుగైదు నోట్ల కట్టల బండిళ్లు కాలిపోయిన స్థితిలో లభించిన విషయం నివేదిక ద్వారా బహిర్గతమైంది.**

మార్చి 14వ తేదీన లుట్యెన్స్ ప్రాంతంలోని జస్టిస్ యశ్వంత్ వర్మ ఇంట్లో జరిగిన అగ్నిప్రమాదం సందర్భంగా నోట్ల కట్టలు బయటపడ్డాయనే వార్తలతో కలకలం రేగింది. మంటలను ఆర్పేందుకు వెళ్లిన అగ్ని మాపక విభాగం చీఫ్ అతుల్ గర్గ్.. తొలుత ఎటువంటి నోట్ల కట్టలను గుర్తించలేదని చెప్పారు. ఆ తర్వాత తాము నోట్ల కట్టలు దొరకలేదన్న విషయాన్ని చెప్పలేదని స్పష్టం చేశారు.

ఈ అంశంపై మరింత లోతుగా దర్యాప్తు జరపాల్సిన అవసరముందని జస్టిస్ ఉపాధ్యాయ శనివారమే సీజేఐకి విజ్ఞప్తి చేశారు.

**'వీడియో చూసి షాకయ్యా'**

నోట్ల కట్టల ఆరోపణలను జస్టిస్ వర్మ ఖండించారు. దిల్లీ హైకోర్టు సీజేకు ఇచ్చిన సమాధానంలో ఆయన ఈ మేరకు స్పష్టం చేశారు. తానుగానీ, తన బంధువులుగానీ ఎటువంటి నోట్ల కట్టలను గదిలో ఉంచలేదని తెలిపారు. తన ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు జరిగిన కుట్రగా దీనిని పేర్కొన్నారు. 'హైకోర్టు అతిథి గృహంలో మన సమావేశం జరిగినప్పుడు పోలీస్ కమిషనర్ పంపిన వీడియోను చూసి షాకయ్యా. అందులో ఉన్న వాటిని చూసి దిగ్భ్రాంతికి గురయ్యా. ప్రమాదం జరిగిన రోజున నేను ప్రత్యక్షంగా ఆ గదిని చూసినప్పుడు ఇవేమీ లేవు' అని జస్టిస్ వర్మ దిల్లీ హైకోర్టు సీజేకు ఇచ్చిన సమాధానంలో పేర్కొన్నారు. ఆరోపణలు చేసే ముందు మీడియా కొంత విచారణ జరిపి నిర్ధారించుకోవాల్సి ఉండాల్సిందని అభిప్రాయపడ్డారు. అగ్ని ప్రమాదం జరిగిన గది నుంచి నోట్ల కట్టలను తొలగించామన్న ఆరోపణలను ఆయన ఖండించారు.

తమ నగదు ఉపసంహరణలు బ్యాంకుల ద్వారానే జరుగుతాయని, తాము యూపీఐ యాప్‌లను వాడతామని, కార్డులతో లావాదేవీలుజరుపుతామని వివరించారు.

తాము ఆ గదిని.. సాధారణంగా ఉపయోగంలో లేని ఫర్నిచర్, సీసాలు, క్రాకరీ, పరుపులు, కార్పెట్లు, పాత స్పీకర్లు, గార్డెన్ వస్తువులను ఉంచడానికి వాడతామని తెలిపారు.

**ఆరోపణలు రుజువైతే..**

జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంపై విచారణ కీలకమైన రెండో దశకు చేరుకుంది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అంతర్గత విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వడంతో ఇక త్రిసభ్య కమిటీ విచారణను ప్రారంభించనుంది. కమిటీ విచారణలో తేలే అంశాలను బట్టి జస్టిస్ వర్మ భవితవ్యం తేలనుంది. రెండో దశ విచారణను సీజేఐ స్వయంగా పర్యవేక్షిస్తారు. ఆయన త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశారంటే దిల్లీ హైకోర్టు సీజే ఇచ్చిన నివేదికను అనుమతించారని భావించవచ్చు.

దిల్లీ హైకోర్టు సీజే ఇచ్చిన నివేదికను యథాతథంగా సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పెట్టిన సీజేఐ చర్యను పలువురు న్యాయ నిపుణులు ప్రశంసించారు. సీనియర్ న్యాయవాదులు సంజయ్ హెగ్డే, ఇందిరా జైసింగ్, ఆదిశ్ సి అగర్వాలా తదితరులు ఆయనకు అభినందనలు తెలిపారు.

జస్టిస్ వర్మపై వచ్చిన ఆరోపణలను సుప్రీంకోర్టు మాజీ జడ్జి జస్టిస్ మార్కండేయ కట్జు తోసిపుచ్చారు. 3 తరాలుగా ఆయన కుటుంబం గురించి తనకు తెలుసని పేర్కొన్నారు.

*** 2014 నుంచి హైకోర్టు న్యాయమూర్తిగా..**

జస్టిస్ యశ్వంత్ వర్మ 2014 అక్టోబరు 13న అలహాబాద్ హైకోర్టులో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2016 ఫిబ్రవరి 1 నుంచి అదే కోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. 2021 అక్టోబరు 11 నుంచి దిల్లీ హైకోర్టులో పని చేస్తున్నారు.

జీఎస్టీ, సేల్స్ ట్యాక్స్, కంపెనీ అప్పీళ్లను చూసే డివిజన్ బెంచ్‌కు జస్టిస్ వర్మ నాయకత్వం వహిస్తున్నారు.

*** ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోంది: సిబల్**

న్యాయ వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లుతోందని రాజ్యసభ సభ్యుడు కపిల్ సిబల్ అభిప్రాయపడ్డారు. న్యాయ వ్యవస్థ విషయంలో పలు అంశాలపై కొన్ని సంవత్సరాలుగా ఆందోళనలున్నాయని, అందులో అవినీతి ఒకటని, దానికి చాలా అర్థాలున్నాయని వ్యాఖ్యానించారు. అందులో ఒకటి ఆర్థిక ప్రయోజనాల కోసం తీర్పులివ్వడం, మరోటి ప్రమాణం చేసిన తీరుకు వ్యతిరేకంగా వ్యవహరించడం అని వివరించారు. కొంత మంది జడ్జీలు మెజారిటీ అభిప్రాయానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని, రాజకీయ వైఖరులను ప్రదర్శిస్తున్నారని అభిప్రాయపడ్డారు.

# వడగళ్ల వానతో పంట నష్టం.... ఆరాతీసిన సీఎం చంద్రబాబు

*** రాయలసీమ జిల్లాల్లో వడగళ్ల వానలు**

*** అనంతపురంలో రైతుల ఆత్మహత్యాయత్నం**

*** మెరుగైన వైద్యం అందించాలని సీఎం చంద్రబాబు ఆదేశం**

*** పంట నష్టంపై సమీక్ష**



అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా పంట నష్టపోయి తీవ్ర మనస్తాపానికి గురైన ఇద్దరు అరటి రైతులు ఆత్మహత్యకు ప్రయత్నించిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందించారు. అనంతపురం జిల్లా యల్లనూరు మండలం నీర్జంపల్లిలో జరిగిన ఈ సంఘటనపై ఆయన జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర ఉన్నతాధికారులతో అత్యవసరంగా సమీక్ష నిర్వహించారు.

సమీక్షలో భాగంగా, ఆత్మహత్యకు ప్రయత్నించిన రైతుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి, వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ప్రాణాపాయం తప్పిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. మరింత మెరుగైన చికిత్స కోసం వారిని అనంతపురం తరలించినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో అకాల వర్షాలు, వడగండ్ల కారణంగా జరిగిన పంట నష్టంపై సమగ్ర సమీక్ష జరిపారు. కడప, అనంతపురం, శ్రీ సత్యసాయి, ప్రకాశం జిల్లాల్లోని 10 మండలాల్లోని 40 గ్రామాలలో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందని అధికారులు నివేదించారు. దాదాపు 1,364 మంది రైతులకు చెందిన 1,670 హెక్టార్లలో ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని వారు వివరించారు.

క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందని, ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరూ ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. నష్టపోయిన రైతులకు తగిన సహాయం అందించాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. రైతులు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయాలని, ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడకూడదని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.

# భద్రాచలం బ్రహ్మోత్సవాలకు రండి

(మొదటిపేజీ తరువాయి)

నాగేశ్వరరావును కూడా రావాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల గోడపత్రికను ఆదివారం సీఎం నివాసంలో సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు ఆవిష్కరించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించిన అంశాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. అవసరమైన భూసేకరణ, నిధులకు సంబంధించిన వివరాలను అందించాలని అధికారుల్ని ఆదేశించారు. కార్యక్రమంలో సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, దేవాదాయశాఖ ముఖ్యకార్యదర్శి శైలజారామయ్యర్, కమిషనర్ శ్రీధర్, ఆలయ ఈవో రమాదేవి ఉన్నారు.

*** ఆగాఖాన్ నెట్‌వర్క్ నూతన ఛైర్‌పర్సన్‌కు సీఎం అభినందన..**

షియా ఇస్మాయిలీ ముస్లిం సమాజానికి 50వ వారసత్వ ఇమామ్‌గా, ఆగాఖాన్ డెవలప్‌మెంట్ నెట్‌వర్క్ (ఏకేడీఎన్) నూతన ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రిన్స్ రహీం ఆగాఖాన్‌కు ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందనలు తెలిపారు. తెలంగాణలో చారిత్రక వారసత్వ సంపద పరిరక్షణ, విద్య, అభివృద్ధి కోసం ఏకేడీఎన్ చేస్తున్న కృషి అమూల్యమైందన్నారు. రహీం ఆగాఖాన్ నాయకత్వంలో రాష్ట్రానికి ఏకేడీఎన్ సహకారం మరింత బలోపేతం కావాలని సీఎం ఆకాంక్షించారు.

**అర్చకుల వేతనాల పెంపునకు కృషి: కొండా సురేఖ**

తెలంగాణ ధూపదీప నైవేద్య అర్చక సంఘం రూపొందించిన విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఆవిష్కరించారు. కొత్త సంవత్సరంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఇందుకు అర్చకులు దీవెనలు ఇవ్వాలన్నారు. అర్చకులకు నెలనెలా వేతనాలు ఇస్తున్నామని, ధూపదీప నైవేద్య అర్చకులకు వేతనాల పెంపుదలకు కృషి చేస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. ధూపదీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ మాట్లాడుతూ.. అర్చకుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, అదనపు కమిషనర్ కృష్ణవేణి, రీజినల్ కమిషనర్ రామకృష్ణారావు, సంఘం నేతలు ప్రసాద్‌శర్మ, వెంకటాద్రిస్వామి, హరికిషన్, ఫణికుమార్, అమరేశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్ నుంచే సన్నబియ్యం పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

సిమెంట్స్ ఆవరణలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి నిర్వహించిన సమావేశంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాపంపిణీ ద్వారా అందించిన దొడ్డు రకం బియ్యాన్ని ఎక్కువ మంది తినకపోయేవారని, ఆ బియ్యం కోళ్ల ఫారాలు, బీర్ల కంపెనీలకు వెళ్లేదని ఆరోపించారు. దీంతో ప్రజాధనం దుర్వినియోగం కావడంతోపాటు ప్రజలకు ఆహార భద్రత కరవైందన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అందిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతిరెడ్డి, లక్ష్మారెడ్డి, జైవీర్‌రెడ్డి, బాలునాయక్, రాజగోపాల్‌రెడ్డి, వీరేశం, సామేల్, అనిల్‌కుమార్‌రెడ్డి, అయిలయ్య, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి ఆలయంలో రేపు వీఐపీ బ్రేక్ దర్శనాల రద్దు

(మొదటిపేజీ తరువాయి)

అష్టదళ పాదపద్మారాధన సేవను తితిదే రద్దు చేసింది. 24న ప్రొటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించబోమని తెలిపింది.

# డాల్ఫిన్లు వచ్చింది అందుకే..!

(మొదటిపేజీ తరువాయి)

పలు కారణాలున్నాయి.

**విహారం.. వినోదం.. వేట..**

- సముద్రాల్లో నౌక వేగంగా ప్రయాణించేటప్పుడు దాని ముందుభాగంలో ఒక పీడన తరంగం ఏర్పడుతుంది. దీన్ని 'బౌ వేవ్' అంటారు. చాలా సందర్భాల్లో డాల్ఫిన్లు ఆ తరంగం వెంబడి వెళ్లడాన్ని నావికులు గమనిస్తుంటారు.
- ఈ బౌ వేవ్‌లో ప్రయాణం.. అలలపై చేసే సర్ఫింగ్‌లా ఉంటుంది. దాని వెంట వెళితే పెద్దగా శ్రమ లేకుండానే ఎక్కువ దూరం ప్రయాణించొచ్చు. అందుకే డాల్ఫిన్లు ఈ తరంగం వెంబడి పయనిస్తుంటాయని సముద్ర జీవశాస్త్రవేత్తలు చెబుతున్నారు.
- ఇది ప్రయాణంతో పాటు డాల్ఫిన్లకు బోలెడు వినోదం, ఉల్లాసాన్ని పంచుతుంది. అందువల్ల ఇవి గుంపులుగా ఈ విన్యాసంలో పాల్గొంటాయి. పీడన కెరటంలో అనువైన ప్రదేశం కోసం వాటి మధ్య ఒకింత తోపులాట కూడా జరుగుతుంది.
- ముఖ్యంగా బాటిల్‌నోస్ డాల్ఫిన్లు బౌ వేవ్‌లో పయనించడానికి ఎక్కువగా ఇష్టపడుతుంటాయి.

# కరీంనగర్ లో కేటీఆర్ కాన్వాయ్ లో అపశృతి

*** నేడు కరీంనగర్ పర్యటనలో ఉన్న కేటీఆర్**

*** కానిస్టేబుల్ పద్మజను ఢీకొన్న బీఆర్ఎస్ కార్యకర్త శ్రీకాంత్ బైక్**

*** పద్మజను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిన పార్టీ శ్రేణులు**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈరోజు కరీంనగర్ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన కాన్వాయ్‌లో అపశృతి చోటుచేసుకుంది. విధుల్లో ఉన్న మహిళా కానిస్టేబుల్ పద్మజను పార్టీ కార్యకర్త శ్రీకాంత్ బైక్ ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆమె కాలు విరిగింది. వెంటనే పార్టీ శ్రేణులు ఆమెను స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై కేటీఆర్ ఆరా తీశారు. పద్మజకు వెంటనే మెరుగైన వైద్య చికిత్స అందించాలని ఆసుపత్రి వైద్యులను కోరారు.

# తులం బంగారం అని మోసం చేశారు : హరీశ్ రావు

తమ ప్రభుత్వంలో తొలి సంవత్సరంలోనే ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకుందని... ఇప్పటి వరకు చేసిందేమీ లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. గతంలో తమ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికేషన్లకు నియామకపత్రాలు ఇచ్చి... తామే ఉద్యోగాలు ఇచ్చామని గొప్పలు చెప్పుకున్నారని మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని విపంచి కళానిలయంలో ఈరోజు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రుణమాఫీ, రైతు భరోసా, తులం బంగారం అంటూ ప్రజలను మభ్యపెట్టారని... అధికారంలోకి వచ్చిన తర్వాత మోసం చేశారని విమర్శించారు. చిన్న ఉద్యోగాలు చేస్తున్నవారిని చులకనగా చూడొద్దని... టాటా, బిర్లా వంటి పెద్ద బిలియనీర్లు చిన్నచిన్న ఉద్యోగాలతోనే వారి జీవితాలను ప్రారంభించారని చెప్పారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని అందరూ గొప్ప స్థితికి ఎదగాలని సూచించారు.

# వన్ నేషన్.. వన్ ఎలక్షన్.. నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- బిజెపి మండల విస్తృతస్థాయి సమావేశం
- గంగిడి మనోహర్ రెడ్డి, నాగం వర్షిత్ రెడ్డి





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: సమయంతో పాటు ఖర్చును ఆదా చేసే చట్టం వన్ నేషన్.. వన్ ఎలక్షన్.. అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం ఎల్లగిరి గ్రామం రిక్కల సత్తిరెడ్డి ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల విస్తృతస్థాయి సమావేశం ఆదివారం నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్ గారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు ప్రజలకు ఇవ్వకపోగా, కుంటి సాకులు చెబుతూ ప్రజలను మభ్యపెడుతూ పూట గడుపుతుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. 6గ్యారంటీల్లో ఆసరా పింఛన్లు, మహిళాలకు మహాలక్ష్మి పథకం, చదువుకునే బాల బాలికలకు స్కూటీలు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రైతు భరోసా వంటి పథకాలు ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిందన్నారు. కానీ, అధికారం చేపట్టాక మాట మార్చి ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవని కుంటి సాకులు చెబుతుందని దుయ్యబట్టారు. ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి బిజెపి కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి, ప్రజలకు న్యాయం జరిగే విధంగా పోరాటానికి సిద్ధం కావాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించడానికి ఈ నెల 25నుంచి గ్రామాల్లో పర్యటించనున్నామన్నారు. రాబోయే రోజులు మునుగోడులో బిజెపి జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా బిజెపి కార్యకర్తలు గెలవడం ఖాయమన్నారు. ఆందోల్ మైసమ్మ జలసాధన సమితికి పార్టీలకతీతంగా పని చేయడానికి బిజెపి సిద్ధంగా ఉందన్నారు. అదేవిధంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి శత జయంతి వేడుకలు గ్రామ గ్రామాన నిర్వహించాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మునుగోడు నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం, జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఐలయ్య యాదవ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, పాలకూర్ల జంగయ్య గౌడ్, ఊడుగు యాదయ్య గౌడ్, కట్ట కృష్ణ, బత్తుల జంగయ్య గౌడ్, చినుకుని మల్లేష్, కంది లక్ష్మారెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కాయితి రమేష్ గౌడ్, కృష్ణ, భారతరాజు సత్యం, దిండు భాస్కర్, పబ్బు వంశీ, అల్మాస్ పేట గౌతమ్, బాలగోని గోవర్ధన్, నామ నరేష్, నూనె మాధవి, రేవల్లి స్వప్న, పొట్టబతిని బాలరత్నం, సత్తయ్య, కొయ్యడ స్వామి, చిలువేరు రమాశంకర్, మునుకుంట్ల వెంకటేశం, శ్రీనివాస్ చారి, ఫకీరు శ్రీనివాస్ రెడ్డి, గుర్రం రవీందర్, ఐలయ్య యాదవ్, సత్యనారాయణ, లగ్గోని పాండు, శరత్, కొలను జనార్ధన్ రెడ్డి, పెద్దిరెడ్డి అంజిరెడ్డి, రఘురాం, సంజీవ తదితరులు పాల్గొన్నారు. సహచర మిత్రునికి అండగా.. తోటి స్నేహితులు:

## ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

* బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం చింతల్ డివిజన్ రంగా నగర్ శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ హాజరై శ్రీ సీతారామాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బండారు వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి జన్ను లక్ష్మణ్ రావు, కోశాధికారి సరోజ, సత్యనారాయణ, రాం ప్రసాద్, గుమ్మడి రామకృష్ణ, ఆనంద్,కరుణాకర్, ఎళ్లప్ప, హన్మంత్ రావు, రాఘవులు, శాంత, పద్మజా రెడ్డి, దుర్గయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ , కార్యవర్గ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ షహీద్ భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు



జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి ): భరత మాత ముద్దుబిడ్డ సర్దార్ షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం చింతల్ డివిజన్ పరిధిలోని భగత్ సింగ్ నగర్ లో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి పాల్గొని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించడం మహోన్నత ఆశయంగా గొప్ప త్యాగముగా ప్రసంగించన వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీ నాథ్, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి సత్యం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జెల్లా వెంకటేష్, వై జనార్ధన్ రెడ్డి, డి కృష్ణమూర్తి, మజ్జారి శ్రీనివాస్, భాస్కరరావు, ఏ రాజిరెడ్డి, ప్రేమ్ కుమార్, బీసు వెంకటేశ్ గౌడ్, కె.శ్యామల, విధ్యాదేవి తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ యువ కిశోరాల పోరాటాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి

: షహిద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ 94వ వర్ధంతి
* పల్లె శేఖర్ రెడ్డి



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: విప్లవ యువ కిశోరాలు షహిద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల పోరాట చైతన్యాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. షహిద్ భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని సిపిఐ చౌటుప్పల మండల పార్టీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం, అణిచివేత, దోపిడి, దౌర్జన్యాలకు, సామ్రాజ్యానికి వ్యతిరేకంగా నిరంతర పోరాట స్ఫూర్తితో సాగిన భగత్ సింగ్, రాజగురు, సుఖదేవుల స్ఫూర్తితో నేటి పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను యువత తిప్పికొట్టాలన్నారు. ప్రపంచ స్థాయిలో చేగువేరా, ఫైడల్ కాస్ట్రో లాంటి విప్లవ వీరులు అమెరికన్ సామ్రాజ్యవాదులపై పోరాడి అమరులయ్యారని, అదే కోవలో భారత ఉపఖండంలో భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ లు బ్రిటిష్ సామ్రాజ్యవాదుల చేతిలో ఉరి తీయబడ్డారని గుర్తు చేశారు. భగత్ సింగ్ స్ఫూర్తితో అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. యువత ప్రశ్నించకుండా వారి మెదళ్లపై సామ్రాజ్యా వాద విష సంస్కృతి, మద్యం, డ్రగ్స్, గంజాయి లాంటి మత్తుపదార్థాలను బలవంతంగా రుద్దారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం నుండి యువత బయటకు రావాలని పిలుపునిచ్చారు. దేశంలో అన్నివర్గాల ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి కల్పించడం కోసం పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షుడు బద్దుల సుధాకర్, ఉడత రామలింగం, టంగుటూరి రాములు, ఉడుత రాజు, దాసరి మనోహర్, గుండెబోయిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగించాలి

- డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం
- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: స్వాతంత్ర సమరయోధులు షాహిద్ భగత్ సింగ్, రాజగురు, సుక్ దేవ్ ల ఆశయాలను కొనసాగించాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అతి పిన్న వయసులోనే దేశ స్వతంత్రం కోసం ఉరికొయ్యకు ప్రాణాలర్పించిన మహనీయులని కొనియాడారు. ప్రాణాలను త్యాగం చేసి సాధించిన స్వాతంత్రంలో నేటికి కూడా అందరికీ ఉచిత విద్య, వైద్యం అందించకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆరోపించారు. సేవా రంగమైన రాజకీయాలను కూడా వ్యాపార రంగంగా మార్చి ప్రజలను మభ్యపెట్టి గద్దనెక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు, యువత మహనీయుల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ ఫలాలను అందరికీ అందినప్పుడే నిజమైన స్వాతంత్రమన్నారు. ప్రభుత్వాల మార్పు కాదు ప్రజల జీవన విధానం మారాలన్నారు. డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐలు పోరాటాలకే పరిమితం కాకుండా రక్తదాన శిబిరాలతో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ విజయమోహన్, ఎస్ఐ యాదగిరి గౌడ్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధు కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి, ప్రజాసంఘాల నాయకులు గంగాదేవి సైదులు, రాగీరు కిష్టయ్య, గోశిక కరుణాకర్ డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి ఖయ్యూం, డివైఎఫ్ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు బోదాసు నరేష్, గుడ్డేటి సుజిత్, ఎస్ఎఫ్ఐ మండల, అధ్యక్ష కార్యదర్శులు దాసరి ప్రకాష్, తీగుళ్ల శ్రీనివాస్, నాయకులు గండని లక్ష్మీపతి, పల్లె శివకుమార్, రత్నం శ్రీకాంత్, నత్తి నరేష్, సామిడి నాగరాజు రెడ్డి, మానే కుమారస్వామి, బోయ పృథ్వీ, వనం విజయ్ కుమార్, జంగిలి మహేష్, బోయ నగేష్, జంగిలి సాయి, సుక్క శ్రీకాంత్, దోనూరి శ్రావణ్, సంతోష్, పాలమాకుల రాకేష్, చింతకింది సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనందోత్సాహాల నడుమ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండల కేంద్రం చైతన్య జూనియర్ కళాశాల 20082010విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు మండల పరిధిలోని దండు మల్కాపురం ఆందోల్ మైసమ్మ దేవాలయం ప్రాంగణంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఆత్మీయ పలకరింపులు, ఆ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. ఇంటర్ పూర్తి చేసుకుని సరిగ్గా 15ఏళ్ల తరువాత వారంతా ఒక చోట చేరుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ సంతోషంగా గడిపారు. అనంతరం మోమోంటో లు అందజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్రీ లెక్చరర్ శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు మహమ్మద్ తాజ్, ఎడ్ల రాఘవేందర్, ఊదరి శ్రీనివాస్, కోత్వాల్ లిఖిత్ కుమార్, మిరియాల శివకుమార్, నల్లా అరుణ్ కుమార్, ఐతరాజు అశోక్, తంగడిపల్లి నరహరి, వెంకట్ రెడ్డి, లింగస్వామి, కృష్ణ, ఓబుల్ రెడ్డి, సాయిరాం రెడ్డి, విద్యార్థిని శిల్పారెడ్డి, స్నేహలత రెడ్డి, స్వాతి, సుస్మిత, సరిత, మాధవి, శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

## సహచర మిత్రునికి అండగా.. తోటి స్నేహితులు

- రూ.1.10లక్షల ఆర్థికసాయం అందజేత



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం జడ్పీహెచ్ఎస్ లో 199495సంవత్సరం పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థి గోశిక గణేష్ కుమార్ గత మూడు నెలలుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నాడు. విషయం తెలుసుకున్న తనతో పాటు విద్యనభ్యసించిన సహచర స్నేహితులు ఆదివారం గణేష్ కుమార్ ను కలిశారు. అనారోగ్యానికి గురైన సహచర మిత్రున్ని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను తెలుసుకున్నారు. వైద్య ఖర్చుల కోసం తమ వంతుగా రూ.1.10లక్షల ఆర్థికసాయం అందజేశారు. గణేష్ కుమార్ కు తాము అండగా నిలబడతావని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తోటి సహచర మిత్రులు దేప రాజు, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, వరగంటి శ్రీనివాస్, గోశిక భాస్కర్, బడుగు రవికుమార్, కోణం శ్రీనివాస్, గట్టు వినోద్, బోయపల్లి కరుణాకర్ రెడ్డి, కొలను కృష్ణారెడ్డి, గంజి కృష్ణ, కంచర్ల వెంకట్ రెడ్డి, కంచరకుంట్ల ఉదయభాస్కర్ రెడ్డి, తడకమళ్ళ శివకుమార్, గోశిక బాలనర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నను కన్నీరు పెట్టించిన అకాల వర్షం

- రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన రైతన్నను ఆదుకోవాలి
- బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్:అకాల వర్షం, వడగళ్ల వాన రైతన్నను కన్నీరు పెట్టించిందని బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం కురిసిన అకాల వర్షం, వడగళ్ల వానకు ముస్తాబాద్ మండలంలోని బందనకల్, వెంకట్రావుపల్లె గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షం, వడగళ్ల వాన రైతన్నను నిండా ముంచిందని, అప్పు తెచ్చి పంటలు వేసిన రైతన్నల పరిస్థితి అకాల వర్షంతో మరింత దయనీయంగా మారిందని, అప్పులు చేసి వేసిన పంటలు అకాల వర్షంతో దెబ్బతినడంతో దిగాలు చెందారని అన్నారు. సుమారు 500 ఎకరాల్లో వరి పంట దెబ్బతిందని అన్నారు. గత ప్రభుత్వం పంట నష్టం అంచనా వేశారు కానీ, నష్టపరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. గత రాష్ట్ర ప్రభుత్వంలాగే ఈ ప్రభుత్వం కూడా ఫసల్ భీమా యోజన ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నష్టపోయినన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండల అధ్యక్షుడు అంజా గౌడ్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ మల్లారెడ్డి, ముస్తాబాద్ మండల ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు సంతోష్ రెడ్డి, మీస సంజీవ్, ఏళ్ల గిరిధర్, రమేష్ రెడ్డి, మేంగని మహేందర్, కార్తీక్ రెడ్డి, కోలా కృష్ణ, దొంగల శంకర్ రెడ్డి, రాయం వెంకటేష్, బుచ్చెల్లి రాజయ్య, కస్తూరి బాపిరెడ్డి, నల్ల గోపాల్, నల్ల తిరుపతి, గుడ్ల సురేష్, బొంగురం అజయ్, నల్ల రమేష్, చింతాకుల బాలమల్లు, దుబ్బాక గిరి, రాయం రాయమల్లు తదితరులున్నారు.

## నూతన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు ఘనసన్మానం



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: శాసన మండలి సభ్యునిగా నూతనంగా ఎన్నికైన సిపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సిపిఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకటరెడ్డి, ఏఐటీయూసీ జాతీయ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావులను చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్ ఆదివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, ఉడుత రామలింగం, బద్దుల సుధాకర్, టంగుటూరి రాములు, రొండి నరసింహ, భాస్కర్, చివర్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## యువ గేమర్లకు గోల్డెన్ చాన్స్

- ఐక్యూ సీజీఓ కోసం దరఖాస్తుల ఆహ్వానం..
- రూ. 10 లక్షల భారీ పారితోషికం




హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : యువ గేమర్లకు ఇది గోల్డన్ చాన్స్ అని చెప్పవచ్చు. హైపర్ఫార్మెన్స్ స్మార్ట్ఫోన్ బ్రాండ్ ఐక్యూ 2025 సంవత్సరానికి తన చీఫ్ గేమింగ్ ఆఫీసర్ (సీజీఓ) కోసం వెతుకుతుంది. ఈ సందర్భంగా ఐక్యూ సీఈఓ నిపున్ మర్యా మాట్లాడుతూ యువ గేమర్లకు ఇది గొప్ప అవకాశం అన్నారు. ఈ అవకాశం పొందాలంటే గేమింగ్ పై అభిరుచి, 25 ఏళ్ల లోపు ఉండాలన్నారు. ఈ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ బాధ్యతలలో ప్రధానంగా ఐక్యూ కొత్త స్మార్ట్ఫోన్ల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం, బ్రాండ్ ఈస్పోర్ట్ వ్యూహాన్ని నడిపించడం, భారతదేశంలోని టాప్ ఈస్పోర్ట్స్ గేమర్లతో చురుకుగా వ్యవహరించడం ఉన్నాయన్నారు. ఈ రోల్ ద్వారా సీజీఓ ఐక్యూ తాజా ఉత్పత్తులకు యాక్సెస్ పొందే అవకాశం ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా జరిగే ప్రముఖ గేమింగ్ ఈవెంట్లలో బ్రాండ్ కు ప్రాతినిధ్యం వహించనున్నారని తెలిపారు. ఐక్యూ చీఫ్ గేమింగ్ ఆఫీసర్ నాయకత్వ బృందంతో కలిసి పని చేస్తూ.. గేమింగ్ కమ్యూనిటీతో అనుసంధానం చేసి గేమ్, గేమింగ్ స్టైల్, ప్రదర్శన, గేమ్ విశ్లేషణలపై విలువైన సమాచారాన్ని పంచుకునే అవకాశం పొందుతారన్నారు. ఐక్యూ తన సీజీఓకి రూ.10 లక్షలు అందిస్తుందని పేర్కొన్నారు. యువ గేమింగ్ అభిమాన్లు ఐక్యూ అధికారిక వెబ్ సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ ఐక్యూ డాట్ కామ్ ద్వారా మార్చి 30 లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## నిత్య వ్యాయామంతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను పొందుతాం

* బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : నిత్య వ్యాయామంతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతతను పొందుతామని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ పరిధి రుక్మిణీ ఎస్టేట్ నందు గల పార్క్ లో రూ.11 లక్షల తో నూతనంగా నిర్మించిన "ఓపెన్ జిమ్" ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరణంలో కాలనీ వాసులకు ఉపయోగపడేలా ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు, రుక్మిణీ ఎస్టేట్స్ అధ్యక్షులు శేఖర్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు నర్సింహులు, ప్రేమానందం, కోశాధికారి ప్రదీప్, సభ్యులు శంకర్ రెడ్డి, ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు మంత్రి పొంగులేటి హామీ

* పది ఎకరాలకు సంబంధించి న్యాయం చేస్తా.



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు పై టి యు డబ్ల్యూ జె (ఐ జే యు) ఆధ్వర్యంలో రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఆదివారం నాడు కొత్తగూడెం పర్యటనలో భాగంగా కొత్తగూడెం క్లబ్ కు వచ్చిన మంత్రి పొంగులేటిని టి యు డబ్ల్యూ జె (ఐ జే యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నాయకులు జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏర్పుల సుధాకర్, జాయింట్ సెక్రటరీ ఎర్ర ఈశ్వర్, సీనియర్ జర్నలిస్టు (వెలుగు )పోతు రాజేందర్, సుజాతనగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహేష్ కలిశారు. జర్నలిస్టులకు కేటాయించిన పది ఎకరాల భూమికి సంబంధించి ముఖ్యమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జర్నలిస్టుల స్థలాలకు సంబంధించి గజానికి 250 రూపాయల చొప్పున ధర నిర్ణయించి అందించాలని ముఖ్యమంత్రికి సిఫారసు విషయాన్ని ఐజేయు నాయకులు గుర్తు చేయడం జరిగింది. అట్టి విషయంపై ప్రభుత్వంతో మాట్లాడి న్యాయం చేస్తామన్నారు.. అదేవిధంగా కొత్తగూడెం ప్రెస్ క్లబ్ కు సంబంధించి వెంటనే స్థలాన్ని మంజూరు చేస్తానని హామీ ఇస్తూనే పక్కనే ఉన్న కలెక్టర్ జితేష్ వి పాటిల్ కి ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు సభ్యులు పాల్గొన్నారు.

* ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక

ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదాద్రి భువనగిరి , ప్రజాస్ఫూర్తి : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఆదివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు.ఆలేరు పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు. అనంతరం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపట్టడం గొప్ప విషయమన్నారు. రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఆర్డిఓ ఎం కృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు..

## కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకం

* ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి.



ప్రజాస్ఫూర్తి, కాప్రా : కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల పాత్ర కీలకమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన చర్లపల్లి డివిజన్ మధురానగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వంగ కొండల్ రెడ్డి, వాకిటి అనిలారెడ్డిల ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని సైనిక్ పుర్ లోని ఇంటి వద్ద కలుసుకొని శాలువా కప్పి పూల మొక్కను అందించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శాలువాలు కప్పి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మధురానగర్ అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చొరవ తీసుకుంటానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ అధ్యక్షులు ఎంపల్లి పద్మా రెడ్డి,నాయకులు నేమురి మహేష్ గౌడ్, గంప కృష్ణ, లింగం నాయక్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్, ఈశ్వర్,మంతు నాయక్, లక్ష్మారెడ్డి, హరి నాయక్, సుధాకర్, హనుమాన్ నాయక్ శేఖర్, శ్రీనివాస్, ఉదయ్, ఉదయ్ రెడ్డి,తక్కల్ల వేణుగోపాల్ రెడ్డి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

* మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి



ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం క్లబ్ లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు ఆదివారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్, కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, కోనేరు సత్యనారాయణ, నాగేంద్ర త్రివేది, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా నాయకులు పెదబాబు, తదితరులు ఇఫ్తార్ దావత్ లో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. సుమారు 2500 మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి, ఎంపీ ఆర్ఆర్ఆర్ మాట్లాడుతు ముస్లిం సోదరులు రంజాన్ మాస ఉపవాసాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, మైనారిటీ జిల్లా సెక్రటరీ ఎండి గౌస్, రైల్వే బోర్డ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మసూద్, తలుగు అనిల్, బాలిశెట్టి సుందర్ రాజ్, పోస్ట్ ఆఫీస్ వాసు, కనుకుంట్ల శ్రీను, జనసమతి ప్రసాద్, ఆర్టీఏ బాదర్ల జోషి, టెలికం బోర్డ్ సభ్యులు బోదాసు కనకరాజు, నాయకులు పూనెం శ్రీను, మాధవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిబావిలో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి ఉత్సవాలు



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం రెడ్డిబావి గ్రామంలో భగత్ సింగ్ యూత్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94వ వర్ధంతి ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆరెగూడెం ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులను అందజేశారు. భారత దేశ స్వాతంత్రం సాధన కోసం భగత్ సింగ్ ఆంగ్లేయులతో చేసిన పోరాటాలను విద్యార్థులకు వివరించారు. చిన్న వయసులోనే దేశం కోసం ప్రాణాలర్పించిన మహోన్నత వ్యక్తి భగత్ సింగ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ అధ్యక్షుడు చంద్రశేఖర్, సాయి, శ్రవణ్, శివాజీ మదన్, కార్తీక్, ప్రేమ్ చందు సచిన్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఈసీఐఎల్ ప్రాంగణంలో వాకర్స్ కు నడక దారి చూపిస్తా

* ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ప్రజాస్ఫూర్తి, కాప్రా: ప్రభుత్వ రంగ సంస్థ ఈసీఐఎల్ ప్రాంగణంలో ఉదయం వేళల్లో వాకర్స్ నడక కోసం అనుమతించేలా చూస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం ఈసీఐఎల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ని సైనిక్ పురి లోని నివాసంలో కలుసుకొని తమ నడకదారికి పరిష్కారం చూపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీఐఎల్ సంస్థ సిఎండి అనురాగ్ కుమార్ తో మాట్లాడి అవసరమైతే మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి సమస్యను మరోసారి తీసుకెళ్లి నడక దారికి అనుమతి లభించేలా చూస్తానన్నారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి కాలనీల సమాఖ్య అధ్యక్షులు ఎంపల్లి పద్మారెడ్డి, నాయకులు నేమురి మహేష్ గౌడ్, గణేష్ ముదిరాజ్, గంప కృష్ణ ఈసీఐఎల్ వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కుటుంబానికి ఆర్థికసాయం అందజేత



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: చౌటుప్పల్ మండలం స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన చేనేత కార్మికురాలు జెల్ల పుల్లమ్మ గత వారం రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, మండల కాంగ్రెస్ నాయకుడు భీమిడి ప్రదీప్ జీ లు మృతురాలి కుటుంబ సభ్యులను ఆదివారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ప్రదీప్ జీ ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు చేవెళ్లి కృష్ణ, రాచకొండ నర్సింహా, వనం రాజు, కందగట్ల చరణ్, ఉప్పు చిన్ని కృష్ణ, రాచకొండ మహేష్, మైలారం రాము, తూర్పింటి ఎల్లయ్య, పిట్టల పెద్ద శ్రీను, బందెల వెంకయ్య, బొగ్గుల చిన్న ఇస్తారి, తూర్పింటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఊరి కొయ్యలు చెరసాలలు విప్లవాలను ఆపలేవు ఇంక్విలాబ్ జిందాబాద్

దమ్మపేట, ప్రజాస్ఫూర్తి: సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దమ్మపేట పార్టీ ఆఫీసులో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవులు తమ నిండు ప్రాణాలను అర్పించి భారత ఉపఖండాన్ని ప్రభావితం చేసిన భారత విప్లవ వీరుల స్ఫూర్తితో సామ్రాజ్యవాదానికి, హిందూ మతోన్మాధ ఫాసిజానికి,కులతత్వానికి, పెట్టుబడిదారి విధానానికి వ్యతిరేకంగా లౌకికవాదం, సోషలిజం కోసం పోరాటాన్ని కొనసాగించాలని భగత్ సింగ్ 94వ వర్ధంతి సందర్భంగా సందర్భంగా జరిగిన కార్యక్రమం లో పండూరి వీరబాబు మాట్లాడు తూ భగత్ సింగ్, రాజగురు సుఖదేవ్ ల కు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరానికి భగత్ సింగ్ ఒక స్ఫూర్తి చిహ్నమని భగత్ సింగ్ ఆయన సహచరులు రాజ గురు సుఖదేవుల జీవితంలో అసాధారణమైన త్యాగ నిరతితో ప్రాణాలర్పించారని కొని ఆడారు. సామ్రాజ్యవాదం పై రాజీ పడకుండా మతతత్వాన్ని,కులతత్వాన్ని తుదికంటా వ్యతిరేకించి, బూర్జువా,భూస్వాముల పాలనను గట్టిగా తిరస్కరించి భారత సమాజానికి ఏకైక ప్రత్యామ్నాయమైన మార్క్సిజం పట్ల,సోషలిజం పట్ల దృఢమైన విశ్వాసాన్ని కలిగిన భగత్ సింగ్ లాంటి మహా మేధావిని దేశం కోల్పోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భగత్ సింగ్ ను ప్రభావితం చేసిన గధర్ వీరులు,జలియన్ వాలాబాగ్ లాంటి దుర్ఘటనల ప్రేరణతో అతి చిన్న వయసులోనే సాహసం,దేశభక్తి, నైతిక విలువల పట్ల కట్టుబాటుతో ముందుకొచ్చిన భగత్ సింగ్ అతని సహచరుల పేర్లు భారత ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నాటుక పోతాయని అన్నారు. నా ఏకైక లక్ష్యం నా దేశం దాస్య సుంకలాల నుండి బయటపడడం,నేను కోరుకున్నది ఒక్కటే స్వాతంత్రం నా ఏకైక కళ అంటూ నాకు ఒకటి కంటే ఎక్కువ జన్మలు లభిస్తే ప్రతి జన్మలోను నా దేశం కోసం త్యాగం చేస్తానని ప్రకటించిన కర్తార్ సింగ్ శరభ చేసిన త్యాగం వరసలోనే భగత్ సింగ్ ప్రయాణించాడని తెలిపారు. భారత స్వతంత్ర సంగ్రామంలో



వందలాదిగా ఉద్భవించిన సాయుధ విప్లవ వీరులలో భగత్ సింగ్,రాజగురు, సుఖదేవ్ లు ప్రత్యేకతను సొంతం చేసుకున్నారని, భారతదేశం ఎదుర్కొంటున్న సమస్య లను మార్క్సిజాన్ని జోడించి తమ ప్రత్యేకతను చాటుకున్నారని తెలిపారు. నేడు భారతదేశం హిందుత్వ ఫాసిజం తో ప్రత్యేకమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని భగత్ సింగ్ అతని సహచరులు రాజగురు,సుఖ దేవ్ లు ఏ విధంగా అయితే మతాన్ని పూర్తిగా వ్యక్తిగతమని ప్రకటించి మతాన్ని అన్ని స్థాయిల్లో తీవ్రంగా వ్యతిరేకించి మతం విషయంలో రాజీ పడిని శత్రువుల్లా వ్యవహరించారో నేడు భారత విద్యార్థి, యువకులు వారి స్ఫూర్తిని కొనసాగించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో ఒకే జాతి ఒకే మతం ఒకే భాష అంటు ఫెడరల్ సూత్రాలకు వ్యతిరేకంగా బిజెపి పాలన కొనసాగిస్తుందని అందులో భాగంగానే పార్లమెంట్ అభిప్రాయాలను సైతం లెక్కచేయకుండా నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయడం కోసం స్కిల్ ఇండియా పేరుతో బలవంతంగా ఆమోదించుకొని ప్రభుత్వ విద్యను బలిపీఠంపై ఎక్కిస్తుంది. యూనివర్సిటీల నూతన ముసాయిదాను తీసుకొచ్చి విశ్వవిద్యాలయాలలో పరిశోధక విద్యార్థులపై, ప్రజాస్వామ్య విలువలపై దాడి చేస్తుంది. దేశంలో కోట్లాదిమంది విద్యార్థి యువకులను కంపెనీ యాజమాన్యాలకు బానిసలను అందించే విధంగా విద్యా వ్యవస్థ మార్చబోతుంది. బిజెపి అనుసరించే విధానాలపై నేటి విద్యార్థి యువకులు భగత్ సింగ్ రాజగురు,సుఖదేవుల స్ఫూర్తితో ప్రశ్నించి వ్యవస్థ మార్పు కోసం కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల్ నాయకులు పండూరి వీరబాబు, రక్కోల అనిల్ కుమార్, గంగాధర నాగమణి, దాసరి సుజాత, జుంజునూరి నాగరాజు, పిచ్చయ్య, వెంకటమ్మ, పద్మ, నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వరిగండి శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ సర్పంచ్



భువనగిరి రూలర్, ప్రజాస్ఫూర్తి : భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన వరిగంటి శ్రీనివాస్ గౌడ్ అకస్మాత్తుగా హార్ట్ ఎటాక్ తో మరణించిన కుటుంబాని పరామర్శించారు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.తాజ్పూర్ మాజీ సర్పంచ్ బొమ్మవారపు సురేష్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజ్పూర్ గ్రామంలో తన వంతు అందిస్తుంటానని అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంపల్లి మల్లేష్ ,రాంపల్లి నాగరాజ్, రాకల నరసింహ, పల్లెపాటి ఆంజనే యులు, పలపాటి రామస్వామి, ఓరిగంటి సుధీర్, బొమ్మరాపు వెంకటేష్, ఓరుగంటి సాయి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాట్మెంటన్ లీగ్ ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానం



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : ఈ నెల 29వ తేదిన జరగనున్న బ్యాట్మెంటన్ లీగ్ ప్రైస్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హజరు కావాలని ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మోరంపూడి శ్రీనివాసరావు, పూర్ణచంద్రరావు, జీవన్, పవన్, సునీల్, సత్య, నవీన్, కపిలేశ్వర రావు, అరుణ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : కూకట్ పల్లిలోని శాంతినగర్ లో గల భారత వికాస్ పరిషత్ లో శ్రీ వేద దార్మిక సేవ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న భాగవత సప్తాహం లో భాగంగా శ్రీ సంపన్ముడుంబై వెంకటాచార్యులు చే గణించిన నూతన సంవత్సర శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణకు అస్తవధాని కులాశేఖరాచార్యులు, సముద్రాల వేణుగోపాల చార్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ సిహెచ్. హనుమంత రావు, వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, సాధన నర్సింహా చార్యులు, సిహెచ్. కృష్ణమాచార్యులు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం భక్తులందరికి పంచాంగాలు ఉచిత పంపిణి చేశారు. ఈ కార్యక్రమం సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండపాక కృష్ణమాచార్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

*** శ్రీరామనవమి ఏర్పాట్లపై సమీక్షా సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఏప్రిల్ 6 , 7 తేదీలలో జరుగు శ్రీరామనవమి, మహా పట్టాభిషేకానికి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార , పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో శ్రీరామనవమి, పట్టాభిషేకం ఏర్పాట్ల పై మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు , జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీరామనవమి ఏర్పాట్లకు వివిధ శాఖల ద్వారా చేపడుతున్న పనులు , తీసుకుంటున్న చర్యలను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో పనిచేసి శ్రీరామనవమికి విచ్చేసే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎండ వేడి అధికంగా ఉన్నందువలన భక్తులకు శ్రీరామనవమి పందిరిలో పాటు గుడి పరిసర ప్రాంతాలు చుట్టూ త్రాగునీటి ఏర్పాటు , మజ్జిగ ప్యాకెట్లు భక్తులు కు అందించాలని ఆదేశించారు. నిరంతరం విద్యుత్ సరఫరా జరిగేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. వైద్య శాఖ సిబ్బంది అవసరమైన మందులు , అంబులెన్స్ ల ను సిద్ధంగా ఉంచాలని అవసరమైతే వేరే జిల్లాల నుండి అదనంగా సిబ్బందిని డిప్యూటేషన్ పై తీసుకోవాలని ఆదేశించారు. వైద్య శాఖ లో అనుభవజ్ఞులైన సిపిఆర్ నిపుణులను నియమించాలని ఆదేశించారు. అగ్నిమాపక సిబ్బంది అవసరమైన ఫైర్ ఇంజన్లను సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్సైజ్ అధికారులు ఉత్సవాల సమయంలో మద్యం షాపులు మూసి వేయించాలని ఆదేశించారు.ఈసారి శ్రీరామనవమి వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని దానికి తగినట్లుగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శ్రీరామనవమి వేడుకలకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతారని మంత్రి తెలిపారు. మూడు రోజుల్లో మాడవీధుల విస్తరణకు అవసరమైన స్థల సమీకరణకు డబ్బులు చెల్లించి, శ్రీరామనవమి రోజున ముఖ్యమంత్రి చేతుల మీద గా మాడవీధుల విస్తరణ పనులు ప్రారంభోత్సవ కార్యక్రమం చేపడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సమీక్షా సమావేశంలో ఐటీడీఏ పీవో రాహుల్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన,ఆర్డీవో దామోదర్ రావు , అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మొక్కలను పెంచుదాం ఆరోగ్యాలని కాపాడుకుందాం

*** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఇంట్లో మొక్కలు పెంచుకొని ఆరోగ్యాలను కాపాడుకుందామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అన్నారు. ఆదివారం ప్రకృతి ఆశ్రమం ఆధ్వర్యంలో కొత్తగూడెం క్లబ్లో జరిగిన ప్రకృతి ఆరోగ్య మహాసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నా చిన్నతనంలో, నా తోటి మిత్రులందరూ క్రికెట్ ఆడుతుంటే, మా నాన్న గుంటలు తవ్వుతుంటే, నేను బురద మట్టిలో చేతులు పెట్టి, మట్టి తీస్తూ మొక్కలు నాటుతూ నాకేంటి కర్మ అనుకునేవాన్ని కానీ మా నాన్న నాతో ఆ పని ఎందుకు చేయించారో 10 సంవత్సరాల తర్వాత తెలిసిందిఅన్నారు. చెట్లు నీడనిస్తాయి, అవే చెట్ల మా వీధి వారందరికీ నీడని ఇవ్వడమే కాకుండా, ఊరు ప్రజలందరూ పూజలు చేయడం కూడా మొదలుపెట్టారు అని కలెక్టర్ తన చిన్ననాటి జ్ఞాపకాలను మహాసభలో గుర్తు చేసుకున్నారు. మునగాకు ఈనాడు ప్రపంచం మొత్తం అమితమైన డిమాండ్ ఉందని, దాన్ని మనమేమో పిచ్చాకులగా చూస్తున్నామని అన్నారు. మనకున్న మెడిసినల్ ప్లాంట్స్, కూరగాయ మొక్కలు, ఆకుకూరలను అపురూపంగా మనం ఇంటిపట్టును పెంచుకుంటే, పురుగుమందులు లేని ఆహారం తినవచ్చని, తద్వారా ఆరోగ్యం బాగుంటుందని, దానివలన ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించవచ్చని కలెక్టర్ అన్నారు. అనంతరం కార్యక్రమానికి ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రముఖ ప్రకృతిక జయరాజు మాట్లాడుతూ.. గ్రీన్ ప్రపంచాన్ని నిర్మించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉంది అన్నారు. మంచి ఆరోగ్యం, ఆనందం కోసం ప్లాస్టిక్ నిర్మూలన చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ బయట ఫంక్షన్స్ కు వెళితే నామోషిగా ఫీల్ కాకుండా, ఒక సంచి లో స్టీల్ ప్లేట్ గ్లాసు తీసుకువెళ్తే ప్లాస్టిక్ నిర్మూలన అదే జరుగుతుందని తెలిపారు. అనంతరం మరో ముఖ్య వక్తగా వచ్చిన డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ మొదట మనం మారాలని, మనం మారితే మన ఊరు మారుతుందని దాంతో జిల్లా దేశం ప్రపంచం మారిపోతుందని ఆయన అన్నారు ఈగోల జోలికి పోకుండా, ఉంటే మార్పు అదే సాధ్యమన్నారు. ఆశ్రమం కోఆర్డినేటర్ జి సుగుణా రావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో, ప్రముఖ సృజనాత్మక తతో అడవిని నిర్మించిన,నిర్మాత దుశర్ల సత్యనారాయణ, డాక్టర్ అనిల్ కుమార్ తంబరేణి, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, రిటైర్డ్ జిఎం సింగరేణి శనగ వెంకటేశ్వర్లు, ప్రముఖ అనువంశిక వైద్యులు డాక్టర్ లక్ష్మణ స్వామి, ఏజీఎం గోనే శ్రీకాంత్, నాచురపతి ప్రాక్టీషనర్ టూమట్ల వెంకన్నలు మాట్లాడగా కలెక్టర్ కి ముక్కలు వెంకటయ్య మొక్కను అందించే స్వాగతం పలికారు. కాగా.. జయరాజు రాసిన పచ్చని చెట్టును నేను రా..అనే పాటకు ప్రభుత్వ ఉపాధ్యాయురాలు జరీనా బేగం నిర్వహణలో స్కూలు విద్యార్థినిలు చేసిన నాట్యానికి, జిల్లా కలెక్టర్, వేదిక మీద ఉన్న వాక్తలు మంత్రముగ్గులయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ తీసుకువచ్చిన నోట పుస్తకాలను పిల్లలందరికీ బహుమతిగా అందించి ప్రత్యేకంగా అభినందించారు. ప్రకృతి మహాసభల ముందు ఏర్పాటుచేసిన ఆర్గానిక్ స్టోర్స్ ని, మిల్లెట్స్ స్టోర్ ని, మొక్కల ప్రదర్శనను, స్టేజి మీద మొక్కజొన్న కంకులతో వరి అంకుల్తో మొక్కలతో ఏర్పాటు చేసిన విధానాన్ని చూసి నిర్వాహకులను ఈ సందర్భంగా అభినందించారు.

## డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలి

**- 9, 10వార్డుల్లో సమస్యలపై సిపిఎం సర్వే**

**- దండ అరుణ్ కుమార్**



చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: వార్డులలో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం సీనియర్ నాయకుడు దండ అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో సమస్యలపై సిపిఎం పోరుబాటలో భాగంగా మున్సిపల్ కేంద్రం 9, 10వార్డుల్లో సిపిఎం నాయకులు ఆదివారం పర్యటించారు. సమస్యలనం పరిశీలించి, సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా దండ అరుణ్ కుమార్ మాట్లాడుతూ డబల్ రోడ్డుగా నిర్మాణంలో ఉన్న కొండూరు రోడ్డు మద్యాంతరంగా ఆగిపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.10వ వార్డులో డ్రైనేజీ తో ప్రజలు ఇబ్బందికి గురవుతున్నారని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎదురుగా డ్రైనేజీ నిర్మాణం చేయాలని అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, 9వ వార్డు కార్యదర్శి గుణమోని ఐలయ్య, 10వ వార్డు కార్యదర్శి కందగట్ల ఆనంద్,నాయకులు నెలికంటి నరసింహ, శ్రీను, రహీం, గుణమోని రాములు, గుణమోని కృష్ణ. కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు బస్తీలో గొడవలు దొంగతనాలు జరగకుండా కాపాడుతాయి

*** జగద్గిరిగుట్ట సీఐ నర్సింహ**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : సీసీ కెమెరాలు బస్తీలో గొడవలు దొంగతనాలు జరగకుండా కాపాడుతాయని జగద్గిరిగుట్ట సీఐ నర్సింహ అన్నారు. పాపిరెడ్డి నగర్ లోని శ్రీ శ్రీ వీరాంజనేయ శివాలయం ప్రాంగణంలో గల కమిటీ హాల్ నందు ఆదివారం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నర్సింహులు ,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహేందర్ రెడ్డి ని ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి నగర్ బస్తీ వాసులు బస్తీలో టెలిఫోన్ టవర్స్ వేస్తున్నారు వాటి వల్ల రేడియేషన్ ప్రభావం ఉంటుందన్నారు. బస్తీలోని చుట్టుపక్కల వారి ఆరోగ్యాలు పాడవుతాయని మహిళలు సిఐ ని విన్నవించుకున్నారు. వారు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. టెలిఫోన్ నెట్వర్క్ టవర్స్ గురించి ,డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బస్తీలోని సీసీ కెమెరాలను మరమ్మతులు చేసుకొని బస్తీలోని ఇంటి యజమానులు అందరూ తన సొంత ప్రాపర్టీ లాగా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు.ఒక కెమెరా ఒక వంద మంది పోలీసులతో సమానమన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవత్ రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ ధర్మారావు, అధ్యక్షులు ప్రభాకర్, కోశాధికారి శంకర్ రెడ్డి , కె.వి రాజు, కిరణ్ , వెంకటేష్ చారి, బాల్ రెడ్డి, శ్రీలత ,కల్పన, ప్రభావతి, సంధ్యారాణి ,పద్మ, రాజయ్య, పర్వతాలు యాదవ్, శంకర్ రెడ్డి, జీవన్ , కనకయ్య, యాదవ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, లక్ష్మణ్, వసంత రెడ్డి, కృష్ణారెడ్డి, మోహన్ రెడ్డి ,గోపాల్, రాజిరెడ్డి, రవికాంత్ రెడ్డి, మహేందర్, మోహన కృష్ణ, వెంకటేష్ గౌడ్, ఆంజనేయులు, సతీష్, సునీల్, బాల నరసింహ, కరుణాకర్ రెడ్డి, కేదార్నాథ్ , బస్తివాసులు, పెద్దలు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# డబ్ల్యూహెచ్‌ఆర్‌పిసి నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ కిఫాయత్ అలీకి
# గౌరవ డాక్టరేట్ పురస్కారం

హైదరాబాద్ 23 మార్చి (ప్రజాస్ఫూర్తి): ప్రముఖ సామాజిక కార్యకర్త, జాతీయ మానవ హక్కుల నాయకుడు, వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ యువ కిశోరం మహమ్మద్ కిఫాయత్ అలీకి సామాజిక సేవ రంగంలో చేసిన విశిష్ట సేవలకు గాను అత్యున్నతమైన డాక్టరేట్ ఆఫ్ సోషల్ సర్వీస్ పురస్కారం లభించింది. ఈ మేరకు ఢిల్లీలోని హానరరీ డాక్టర్ రేట్ అవార్డ్ కౌన్సిల్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు న్యూఢిల్లీ అశోక్ హోటల్ లో ఘనంగా నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆయనకు ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మొహమ్మద్ కిఫాయత్ అలీ మాట్లాడుతూ సామాజిక శివారంగంలో తాను అందిస్తున్న విశిష్ట సేవలకు గాను డాక్టరేట్ పురస్కారం రావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. సమాజం అంటే మన తోటి




ఎంతోమంది జీవిస్తున్నారు ఒకరి హక్కులకు భంగం కలగకుండా చూడడమే కాకుండా వారి హక్కుల కోసం పోరాడగలడమే సామాజిక సేవ అవుతుంది. అటువంటి సేవలో తాను వీళ్ళ తరబడి చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తన సేవలకు గుర్తింపు కానీ ఈ అత్యున్నత డాక్టర్ పురస్కారం వచ్చిందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ



ఫర్ ఇండియన్ యూనివర్సిటీస్ లేడీ సింగం ఢిల్లీ పోలీస్ ఆఫీసర్ కిరణ్ సేథి, మధ్యప్రదేశ్ లోక్సభ అధ్యక్షులు సోమిత్ర ఖాన్, డబ్ల్యూ హెచ్ ఆర్ పి సి యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా సీఈవో అనిక బజాజ్, డబ్ల్యూహెచ్ ఆర్ పి సి ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ రోషిని తదితరుల చేతి మీదుగా ఈ గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని స్వీకరించారు.

# బ్రిటిష్ వాళ్ళని గడగడలాడించిన మహా యోధుడు భగత్ సింగ్

సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్

యాదాద్రి భువనగిరి , (ప్రజాస్ఫూర్తి) : షాహిద్ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ్ దేవ్ ల 94 వ వర్ధంతి కార్యక్రమాన్ని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద సిపిఎం జెండా గద్దె వద్ద నిర్వహించి విప్లవ వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్ సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్ మాట్లాడుతూ భారతదేశ దాస్య శుంకలాలను తెంపడం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రాణాలను సైతం త్రుణ తృణపాయంగా అర్పించిన విప్లవ వీరులను ఎన్ని వందల సంవత్సరాలైనా ఈ జాతి మరిచిపోదని భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ రాజ్ గురు సుఖ దేవుల పేర్లు చిరస్థాయిగా నిలిచిపోతాయని వారు అన్నారు భగత్ సింగ్ అనేక సందర్భాలలో ఈ దేశం నుండి బ్రిటిష్



వాళ్ళను పారదోలితే తెల్ల దొరలు పోయి నల్ల దొరలు అధికారంలోకి వస్తారని ఈ దేశ ప్రజల బ్రతుకులు మారాలంటే సమ సమాజం రావాలని సోషలిజమే మార్గమని ఆయన ఉరికమం ఎక్కే ముందు కూడా జైలులో ఉండి మార్క్స కు సంబంధించిన అనేక పుస్తకాలను అధ్యయనం చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వడ్డేమాన్ బాలరాజు ఘనగాని మల్లేష్ తాళ్లపల్లి గణేష్ రాజేష్ కాసుల నరేష్ మోరిగాడి లక్ష్మణ్ మోరిగాడి అంజయ్య యాసారపు ప్రసాద్ ఘనగాని రాజు బర్ల సిద్ధులు ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు పుట్టల విద్యా సాగర్ సాయికుమార్ శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృషి ఐటిఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనరో

యాదాద్రి భువనగిరి , (ప్రజాస్ఫూర్తి) : 2010..2012 బ్యాచ్ విద్యార్థులు రీ యూనియన్ ప్రోగ్రాంను ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆత్మీయంగా పుష్కరకాలం గా కోర్సు పూర్తి చేసి జీవితంలో సక్సెస్ సాధించిన విద్యార్థులను ఉద్దేశించి కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పుష్కరకాలంలో అందరూ జేఎల్ఎం, డిఫెన్స్ ఆర్మీ, నావి లలో , సెల్ఫ్ ఫైనాన్స్ సంస్థలలో, దేశ విదేశాలలో కృషి ఐటిఐ లో కోర్సు పూర్తి చేసిన వెంటనే ఎంతో విజయవంతంగా గవర్నమెంట్ సంస్థలలో విధులు నిర్వహిస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.కృషి ఐటిఐ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ పౌండర్ దరిపల్లి అనంతరాములు స్థాపించిన సంవత్సరం నుండి ఎదుర్కొన్న ఒడిదుడుకులను వివరించారు. కృషి ఐటిఐ స్థాపించి 1981 నుండి 2025 వరకు ఎంతోమందికి గవర్నమెంట్ , ప్రైవేట్ సంస్థలలో , దేశ విదేశాలలో ఉద్యోగాలు సాధిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ అధ్యాపకులు మోహన్ రెడ్డి, పాండురంగం, అశోక్, దేవేందర్ పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తదనంతరం విద్యార్థుల ఆటపాటలతో రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఇలాంటి రోజులు మళ్లీ రావని పుష్కరకాలంగా కలిసి మెలిసి చదువుకున్న వారి యొక్క అనుభవాలను. నెమరు వేసుకున్నారు. తదనంతరం





విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను ఎంతో అలరించాయి. ఇలాంటి వేడుకలను ప్రతి సంవత్సరం జరుపుకోవాలని కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమమును విజయవంతంగా పూర్తి చేయుటకు కృషి ఐటిఐ పూర్వ విద్యార్థులు 201012 విద్యా సంవత్సరం విద్యార్థులు హరీష్, జ్ఞానేశ్వర్ బాబు, వినయ్ కష్టం ఎంతో ఉందని కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. తదనంతరం విద్యార్థులు ఉదయం నుండి రాత్రి వరకు వారి యొక్క అనుభవాలను పంచుకుంటూ రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు. కృషి ఐటిఐ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం రేణుక ఎల్లమ్మ తల్లి టెంపుల్ దగ్గర ఎస్వీ కన్వెన్షన్ హాల్లో చాలా ఘనంగా జరుపుకున్నారు.20102012 బ్యాచ్ విద్యార్థులు రీ యూనియన్ ప్రోగ్రాంను ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా ఆత్మీయంగా పుష్కరకాలం గా కోర్సు పూర్తి చేసి జీవితంలో సక్సెస్ సాధించిన విద్యార్థులను ఉద్దేశించి కృషీ ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి పుష్కరకాలంలో అందరూ జేఎల్ఎం, డిఫెన్స్ ఆర్మీ, నావి లలో , సెల్ఫ్ ఫైనాన్స్ సంస్థలలో, దేశ విదేశాలలో కృషి ఐటిఐ లో కోర్సు పూర్తి చేసిన వెంటనే ఎంతో విజయవంతంగా గవర్నమెంట్ సంస్థలలో విధులు నిర్వహిస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కృషి ఐడిఐ చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ పౌండర్ దరిపల్లి అనంతరాములు స్థాపించిన సంవత్సరం నుండి ఎదుర్కొన్న ఒడిదుడుకులను వివరించారు. కృషి ఐటిఐ స్థాపించి 1981 నుండి 2025 వరకు ఎంతోమందికి గవర్నమెంట్ , ప్రైవేట్ సంస్థలలో , దేశ విదేశాలలో ఉద్యోగాలు సాధిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమానికి పూర్వ అధ్యాపకులు మోహన్ రెడ్డి, పాండురంగం, అశోక్, దేవేందర్ పాల్గొని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. తదనంతరం విద్యార్థుల ఆటపాటలతో రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు. ఇలాంటి రోజులు మళ్లీ రావని పుష్కరకాలంగా కలిసి మెలిసి చదువుకున్న వారి యొక్క అనుభవాలను. నెమరు వేసుకున్నారు. తదనంతరం విద్యార్థుల సంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను ఎంతో అలరించాయి. ఇలాంటి వేడుకలను ప్రతి సంవత్సరం జరుపుకోవాలని కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు.ఈ కార్యక్రమమును విజయవంతంగా పూర్తి చేయుటకు కృషి ఐటిఐ పూర్వ విద్యార్థులు 201012 విద్యా సంవత్సరం విద్యార్థులు హరీష్, జ్ఞానేశ్వర్ బాబు, వినయ్ కష్టం ఎంతో ఉందని కృషి ఐటిఐ కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ అన్నారు. తదనంతరం విద్యార్థులు ఉదయం నుండి రాత్రి వరకు వారి యొక్క అనుభవాలను పంచుకుంటూ రోజంతా ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు.

# సన్‌రైజర్స్ మ్యాచ్.. బ్లాక్‌లో టికెట్లు అమ్ముతున్న పలువురి అరెస్టు

హైదరాబాద్: సన్‌రైజర్స్ మ్యాచ్ టికెట్లు బ్లాక్‌లో అమ్ముతున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. ఉప్పల్ పోలీసు స్టేషన్‌లో ఈమేరకు కేసు నమోదు చేశారు. మొత్తంగా ఇప్పటివరకు టికెట్లు బ్లాక్‌లో విక్రయిస్తున్న ఏడుగురిని అరెస్టు చేశారు. ఉప్పల్ స్టేడియంలో ఏర్పాట్లు ఎస్‌ఆర్‌హెచ్, ఆర్‌ఆర్ జట్ల మధ్య జరగనున్న మ్యాచ్ కోసం ఉప్పల్ స్టేడియం వద్ద హైదరాబాద్ క్రికెట్ సంఘం ఏర్పాట్లు చేసింది. రాచకొండ పోలీసులు 2,700 మంది సిబ్బందితో ప్రత్యేక భద్రత ఏర్పాటు చేశారు. స్టేడియంలో 450 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. మహిళా ప్రేక్షకుల కోసం మహిళా భద్రత విభాగం బృందాలు ఏర్పాటు చేశారు. ఉప్పల్ స్టేడియానికి వచ్చే వారి కోసం ఐదు చోట్ల ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటు చేశారు.



## డంప్ యార్డు దిగులుతో... ఆగిన గుండె

* **నల్లవల్లిలో ఘటన**
* **డంప్ యార్డు వ్యతిరేక ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న బాధితుడు**



జిన్నారం(గుమ్మడిదల),ప్రజాస్ఫూర్తి 23: గుమ్మడిదల మండలం ప్యారానగర్ లో నిర్మించ తలపెట్టిన డంపింగ్ యార్డ్ వద్దని మనోవేదనకు గురైన ఒక వ్యక్తి గుండె ఆగిపోయింది. మండలంలోని నల్లవల్లికి చెందిన నడిమింటి కృష్ణ (53)అనే వ్యక్తి హార్ట్ ఎటాక్ వచ్చి మృతి చెందాడు. గత కొన్ని రోజులుగా మృతుడు డంపింగ్ యార్డ్ వ్యతిరేక ఉద్యమంలో చాలా చురుకుగా పాల్గొన్నాడు. రజక సంఘం తరపున రిలే నిరాహార దీక్షలో సైతం పాల్గొన్నాడు. కాగా ఇటీవల డంప్ యార్డు పై తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. ఉదయం ఏడుస్తూ ఒక్కసారిగా గుండె నొప్పి రావడంతో హుటాహుటిన నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడే హార్ట్ ఎటాక్ తో మరణించాడు. ప్రభుత్వం భాడుతుని కుటుంబాన్ని ఆదుకోవాలని పలువురు గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక

* **ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**



యాదాద్రి భువనగిరి , ప్రజాస్ఫూర్తి : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఆదివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత,మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య అన్నారు.ఆలేరు పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింపజేశారు.అనంతరం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని,మనషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రంజాన్ మాసంలో ముస్లింలు కఠినమైన ఉపవాస దీక్ష చేపట్టడం గొప్ప విషయమన్నారు .రాబోయే రంజాన్ పర్వదినాన్ని ముస్లింలందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఆర్డిఓ ఎం కృష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు..

## భారాస ర్యాలీలో గాయపడిన మహిళా కానిస్టేబుల్‌కు కేటీఆర్ పరామర్శ

కరీంనగర్: కరీంనగర్‌లో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పర్య టించారు. ఈ సందర్భంగా ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించాయి. ఈ ర్యాలీలో బందోబస్తుకు వచ్చిన మహిళా కానిస్టేబుల్ పద్మజను ఓ యువకుడు ప్రమాదవశాత్తు బుల్లెట్ బైక్‌తో ఢీకొట్టాడు. ఈ ఘటనలో ఆమె కాలు విరగడంతో ఆస్పత్రిలో చేరారు. దీంతో ఆస్పత్రికి వెళ్లిన కేటీఆర్ ఆమెను పరామర్శించారు. చికిత్సకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఆమె ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కేటీఆర్ వెంట భారాస నేతలు వినోద్, గంగుల కమలాకర్, కౌశిక్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కల్తీ పాలు.. గుర్తించడం ఇలా

ఇప్పుడు పాలు కొనుగోలు చేయాలంటేనే భయమేస్తోంది. ఏది కల్తీయో.. ఏవి అసలైన పాలో తెలియడం కష్టంగా మారింది. పాలు తరచుగా నీరు, డిటర్జెంట్, యూరియా, ఫార్మాలిన్ వంటి హానికరమైన పదార్థాలతో మిశ్రమితు కల్తీ జరుగుతుంది. ఇలా కల్తీ చేసిన పాలు తగడం మూలంగా ఆరోగ్యం క్షీణిస్తుంది. ఎఫ్ఎస్ఎస్ఏఐ ద్వారా అందించబడిన కొన్ని సులభమైన పరీక్షలు ఇంటి నుంచే చేసుకోవచ్చు. ఈ పరీక్షలు చేయడం ద్వారా పాలను శుద్ధి ఎంతగా ఉందో నిర్ధారించుకోవచ్చు. అయితే మనం వాటి గురించి తెలుసుకుందాం.

**డిటర్జెంట్ పరీక్ష:** 5 మి.లీ పాల్ని ఒక పారదర్శక గ్లాసులో తీసుకుని, సమానంగా నీటిని కలపండి. బాగా కలపండి. శుద్ధమైన పాలు ఎటువంటి ఫోమ్ లేకుండా ఉండాలి లేదా కాస్త ఫోమ్ ఏర్పడుతుంది, డిటర్జెంట్ తో మిశ్రమితమైన పాలు స్థిరమైన ఫోమ్ కలిగించును.

**యూరియా పరీక్ష:** 5 మి.లీ పాల్ని ఒక పరీక్షా ట్యూబ్ లో తీసుకోండి. అంతకు సమానంగా సోయాబీన్ లేదా అహర్ పౌడర్ కలపండి. బాగా కలపండి మరియు 5 నిమిషాలు వేచి ఉండండి. ఇది లిటమస్ కాగితం కలపండి. రెడ్ లిటమస్ పేపర్ ఎరుపు రంగులో ఉంటే, పాలు శుద్ధమైనది; నీలం రంగులో మారితే, పాలు యూరియా తో మిశ్రమితమై ఉన్నది.

**ఫార్మాలిన్ పరీక్ష:** 10 మి.లీ పాల్ని ఒక పరీక్షా ట్యూబ్ లో తీసుకోండి, ట్యూబ్ యొక్క పక్కలకు 23 చుక్కలు ఘన సల్ఫ్యూరిక్ ఆమ్లం కలపండి. పాల యొక్క రంగు మారదు అంటే పాలు శుద్ధమైనది; ఎరుపు లేదా నీలం వలయాలు ఏర్పడితే, పాలు ఫార్మాలిన్ తో మిశ్రమితమై ఉన్నది.

సింథటిక్ పాల పరీక్ష: 5 మి.లీ పాల్ని మరియు 5 మి.లీ నీటిని ఒక పరీక్షా ట్యూబ్ లో కలపండి. బాగా కలపండి. ఇది స్థిరమైన ఫోమ్ రూపొందించకపోతే, పాలు శుద్ధమైనది; మరియు స్థిరమైన ఫోమ్ ఏర్పడితే, ఇది సింథటిక్ డిటర్జెంట్ తో మిశ్రమితమై ఉంది.

**నీరు పరీక్ష:** ఈ పరీక్ష కోసం, పాల యొక్క ఒక చుక్కను ఒక మృదువుగా మరియు అడ్డంగా ఉన్న ముడి మీద ఉంచండి. చుక్క అక్కడ నిలబడితే లేదా నెమ్మదిగా పులకించుకుంటే, పాలు శుద్ధమైనది. మరియు అది త్వరగా పాడయితే, నీరు కలిసిన పాలు. ఈ పరీక్షలను చేస్తూ, వినియోగదారులు తినే పాల యొక్క శుద్ధతను నిర్ధారించుకోవచ్చు.

## పాల పోషక విలువలు

పాలు సుమారు 150 కేలొరీస్, 8 గ్రా ప్రోటీన్, 8 గ్రా కొవ్వు, 12 గ్రా కార్బోహైడ్రేట్లు, 300 మి.గ్రా కెల్సియం, 2.5 మి.గ్రా విటమిన్ డీ, 1.2 మైక్రోగ్రా విటమిన్ బీ12, 0.4 మి.గ్రా రిబోఫ్లవిన్ బీ2, మరియు సుమారు 400 మి.గ్రా పొటాషియం కలిగి ఉంటుంది.

పాల కల్తీ ఇలా జరుగుతుంది..

పాల కల్తీ అనేది పాలు నాణ్యతను తగ్గించడం లేదా ఇతర రసాయనలు కలిపి కల్తీ చేస్తుంటారు. పాలకు బదులైనవి లేదా ఇతర దిగువ నాణ్యత గల పదార్థాలను కలిపి ఉంచడం జరుగుతుంది. పాలను సాధారణంగా నీరు, డిటర్జెంట్లు, ఆహార మైదా, యూరియా, సింథటిక్ పాల, ఫార్మాలిన్, రంగు పదార్థాలు మరియు చక్కెరతో మిశ్రమం చేస్తారు. ఇలాంటి పాలను పరీక్షలు చేయకుండా కల్తీ పాలుగా గుర్తించడం కష్టంగా ఉంటుంది.

**పాలు మిశ్రమితంగా ఉండటానికి కారణాలు**

విశేషజ్ఞుల ప్రకారం, ఇది అమ్మకదారుల లాభాలు పెంచేందుకు సహాయపడుతుంది, ఎందుకంటే అసలైన పాల పరిమాణం తక్కువగా మారుతుంది. ఇది పాలను పోషక విలువలో తీవ్రంగా తగ్గించడంతో పాటు శరీరంలో అనేక మార్పులకు దారితీస్తుంది.

కల్తీ పాలతో ఆరోగ్య సమస్యలు

ఆరోగ్య నిపుణుల ప్రకారం పాలలో చేర్చిన హానికరమైన పదార్థాల కారణంగా వివిధ ఆరోగ్య ప్రమాదాలు ఉంటాయి. ఇది కడుపు నొప్పి,వికారం వంటి సమస్యలను కలిగించవచ్చు. అలాగే, యూరియా, ఫార్మాలిన్ వంటి మిశ్రమిత పదార్థాలు మూత్రపిండాలను ఒత్తిడికి గురి చేయస్తాయి. కన్ని సార్లు దీర్ఘకాలిక హాని లేదా మూత్ర పిండాలు పని చేయని సమస్యలను కలిగించవచ్చు. కొందరిలో ఈ మిశ్రమాల కారణంగా చర్మ సమస్యలు, కద్దు, శ్వాస సంబంధిత సమస్యలు వస్తుంటాయి. ఫార్మాలిన్ దీర్ఘకాలికంగా ఉపయోగిస్తే కాలేయానికి గంభీరమైన ఆరోగ్య సమస్యలు, మరణం వంటి సమస్యలకు దారితీస్తుంది. కొన్ని మిశ్రమాలు శరీరంలో హార్మోనల్ సమతుల్యతను ప్రభావితం చేయవచ్చు, వివిధ ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. మరియు చివరగా, మిశ్రమిత పాలను దీర్ఘకాలికంగా తీసుకోవడం మూత్రపిండ వ్యాధి క్యాన్సర్ వంటి దారుణ పరిస్థితుల ప్రమాదాన్ని పెంచవచ్చు.

**ఇంటిలో పాల శుద్ధిని ఎలా తనిఖీ చేయాలి?**

భోజన భద్రత మరియు ప్రమాణాల అథారిటీ ఆఫ్ ఇండియా ప్రకారం, ఇంటిలో పాల శుద్ధిని తనిఖీ చేసేందుకు కొన్ని సులభమైన పద్ధతులు ఉన్నాయి. కొన్ని సులభమైన పద్ధతులను పరిశీలించండి:

ఆహార మైదా పరీక్ష: 23 మి.లీ పాల్ని ఉడికించి, చల్లబడనిచ్చండి. పాలలో 23 చుక్కలు ఐడైన్ ద్రావణం కలపండి. పాలు శుద్ధంగా ఉంటే, రంగు మార్చదు లేదా కాస్త పసుపు రంగులో మారుతుంది, అయితే నీలం రంగులో మారితే, ఇది ఆహార మైదాతో మిశ్రమం చేయబడింది.









# చిటికెలో చికెన్ కర్రీని ఇలా చేయండి

త్వరత్వరగా ఏదైనా వండుకోవాలని ఉందా? కమ్మగా కోడికూరను 10 నిమిషాల్లోనే సిద్ధం చేసుకోవచ్చు. ఈజీ చికెన్ కర్రీ రెసిపీని ఇక్కడ చూడండి.

మీకు ఇప్పటికిప్పుడే కోడికూర తినాలని ఉందా? కేవలం 10-15 నిమిషాల్లోనే కోడికూరను సిద్ధం చేసుకోవచ్చు. మీ వద్ద సమయం లేనపుడు, వెంటనే చేసుకోవడానికి ఈ చికెన్ కర్రీ రెసిపీ మీకు ఉపయోగపడుతుంది. మీరు చికెన్ స్థానంలో రొయ్యలను కూడా చేర్చుకోవచ్చు. రొయ్యలకైతే కేవలం 10 నిమిషాల కంటే తక్కువ సమయం చాలు. మీరు ఏది చేసుకోవాలనుకున్నా, ప్రాసెస్ ఇదే. ఆలస్యం ఎందుకు, రెసిపీ చదివి మీరూ ప్రయత్నించండి మరి.

| కావలసినవి |
|---|
| 200 గ్రా బోన్‌లెస్ చికెన్ |
| 2-3 టొమాటోలు |
| 1 ఉల్లిపాయ |
| 2 టీస్పూన్ల అల్లం వెల్లుల్లి పేస్ట్ |
| 2 స్పూన్ల కారం |
| 1/4 స్పూన్ పసుపు |
| 1 స్పూన్ గరం మసాలా |
| 1 టేబుల్ స్పూన్ పొద్దుతిరుగుడు నూనె |
| 3 టేబుల్ స్పూన్లు పెరుగు |
| కొన్ని కొత్తిమీర ఆకులు |
| రుచికి తగినంత ఉప్పు |

**చికెన్ కూర తయారీ విధానం**

ముందుగా చికెన్ ముక్కలను శుభ్రంగా కడిగి పక్కనపెట్టుకోండి, టొమాటోలు, ఉల్లిపాయలు కడిగి ముక్కలుగా కోసి పెట్టుకోండి. ఇప్పుడు బాణలిలో నూనె వేసి, వేడయ్యాక ఉల్లిపాయలు వేసి రంగు మారేంత వరకు వేయించాలి. ఆపైన అల్లం వెల్లులి పేస్ట్ వేసి వేయించాలి. ఇప్పుడు టొమాటో ముక్కలు వేసి పసుపు, ఉప్పు, కారం వేసి మెత్తగా వేయించాలి, ఆపైన పావు వంతు నీళ్లు పోసి 2 నిమిషాలు ఉడికించాలి.

అనంతరం చికెన్ ముక్కలు వేసి, పైనుంచి గరం మసాలా వేసి మూతపెట్టి చికెన్ ఉడికేంత వరకు 1015 నిమిషాలు ఉడికించాలి. చివరగా పెరుగు వేసి కలపాలి, కొత్తిమీర చల్లుకోవాలి.అంతే, చికెన్ కర్రీ రెడీ. అన్నంతో కలిపి లంచ్ లేదా డిన్నర్ లో తింటూ రుచిని ఆస్వాదించండి.





# పూర్వికుల ఇంటికోసమే ఈ దొంగతనం

పశ్చిమ బెంగాల్‌లోని పురూలియా అనే పట్టణ నేపథ్యంలో సాగే సిరీస్ ''లూట్ కాండ్'. లతిక (తాన్య మానిక్తలా) ఓ పాఠశాలలో ఫుట్‌బాల్ కోచ్‌గా పనిచేస్తుంటారు. ఈమె సోదరుడు పలాశ్ (సాహిల్ మెహతా). అనుకోకుండా ఒక రోజు వీరి తండ్రి చనిపోతాడు. ఆ సమయంలో ఈ ఇద్దరూ ఆర్థిక సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. లతిక కష్టపడి పనిచేసే ఆ అప్పు తీర్చి.. పూర్వికుల ఇంటిని కాపాడాలనుకుంటుంది. కానీ పలాశ్ మాత్రం బ్యాంక్ రాబరీ చేయాలనుకుంటాడు. అలా ఓ రోజు బ్యాంక్ దోపిడీ చేసేందుకు సిద్ధమవుతారు. అప్పుడే వాళ్లు తుపాకుల కేసులో చిక్కుకుంటారు. మరి ఈ అక్కా తమ్ముళ్లిద్దరూ బ్యాంక్ రాబరీ చేశారా? అసలు వీళ్లు తుపాకుల కేసులో చిక్కుకోవడానికి కారణం ఏమిటి? ఈ ఇద్దరూ పూర్వికుల నాటి ఇంటిని కాపాడుకున్నారా? అనే ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే 'లూట్ కాండ్' సిరీస్ చూడాల్సిందే. తాన్య మానిక్తలా, సాహిల్ మెహతా ప్రధాన పాత్రల్లో నటించారు. కామెడీ, థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందిన సిరీస్ ఇది. 1995లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా రుచిర్ అరుణ్ తెరకెక్కించారు. ప్రస్తుతం అమెజాన్ ఎమ్‌ఎక్స్ ప్లేయర్ వేదికగా హిందీలో ప్రసారమవుతున్న ఈ సిరీస్ సినీ ప్రియులను ఆకట్టుకుంటోంది.

# సినిమా



# ఫైరింగ్ లుక్

ఇష్టం సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ శ్రియా శరణ్. తెలుగు, తమిళ, హిందీ చిత్ర పరిశ్రమల్లో ఎనలేని అందంతో, నటనతో తనదైన ముద్ర వేసుకుంది. దాదాపు రెండు తరాల హీరోలతో స్క్రీన్ షేర్ చేసుకొని ప్రేక్షకులను మెప్పించింది. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉన్నప్పటికీ అభిమానులతో మాత్రం టచ్‌లోనే ఉంటోంది. ఇక ఈ బ్యూటీ చాలాకాలంగా తన స్టన్నింగ్ లుక్స్‌తో సోషల్ మీడియాలోనూ షేక్ చేస్తోంది. 40 ఏండ్ల వయస్సులో కూడా ఈ అమ్మడు తన కెరీర్ లో గ్లామర్ పాత్రలకు ఎప్పుడూ వెనుకాడలేదు. ఇప్పుడు మళ్లీ ఓ బోల్డ్ అండ్ క్లాసీ లుక్‌తో నెట్టింటా హీట్ పెంచింది. తాజాగా ఇన్‌స్టాలో షేర్‌చేసిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. బ్లాక్ కలర్‌శారీలో ట్రెడిషనల్ టచ్ ఉన్న ఈ పిక్స్.. మైనపు విగ్రహంలా కనిపించే లుక్స్, ఎక్స్‌ప్రెషన్స్ చూసిన నెటిజన్లు తెగ ఫిదా అవుతున్నారు. 'ఏజ్ జస్ట్ నంబర్', 'ఫైరింగ్ లుక్', 'గ్లామర్‌కు నిర్వచనం శ్రియానే' అంటూ ఫ్యాన్స్ పొగడ్తలతో ముంచెత్తుతున్నారు. కాగా.. 2018లో శ్రియ శరణ్ రష్యాకు చెందిన టెన్నిస్ క్రీడాకారుడు, వ్యాపారవేత్త అంద్రీ కొచ్చీవ్‌ను రహస్యంగా పెళ్లాడిన సంగతి తెలిసిందే.



# 'సికందర్'గా సల్మాన్ ఖాన్.. పవర్‌ఫుల్ ట్రైలర్ వచ్చేసింది

సల్మాన్ ఖాన్ హీరోగా కోలీవుడ్ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తెరకెక్కించిన చిత్రం 'సికందర్'. సత్యరాజ్ కీలక పాత్ర పోషించారు. ఈ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ఈద్ సందర్భంగా ఈ నెల 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం తాజాగా ట్రైలర్ విడుదల చేసింది.



# బెస్ట్ వెబ్ సిరీస్ పంచాయత్ 3

**ఉత్తమ నటుడు మనోజ్ బాజ్‌పాయ్, రాఘవ్ జ్యుయెల్**
**ఉత్తమ నటి కాజోల్, అదితి రావ్ హైదరి**



**టాకీస్:** ఓటీటీ వేదికగా రిలీజ్ అయిన సినిమాలు లేదా వెబ్ సిరీస్ లో బెస్ట్ పర్ఫెమెన్స్ ఇచ్చిన నటీనటులకు, దర్శకులకు అవార్డ్స్ ఇస్తోంది 'ఓటీటీప్లే'. వన్ నేషన్.. వన్ అవార్డ్ పేరుతో జరుగుతున్న ఈ కార్యక్రమం తాజాగా ముంబైలో గ్రాండ్ గా జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల ఓటీటీ ప్రేక్షకులను అలరించిన చిత్రాలు, వెబ్‌సిరీస్‌లకు పురస్కారాలు అందజేశారు.



## వెబ్‌సిరీస్‌లలో అదగొట్టింది వీరే!

| | |
|---|---|
| ఉత్తమ వెబ్‌సిరీస్ | పంచాయత్ 3 |
| ఉత్తమ దర్శకుడు | నిఖిల్ అద్వాణీ (ఫ్రీడమ్ ఎట్ మిడ్ నైట్) |
| ఉత్తమ నటుడు (క్రిటిక్స్) | జైదీప్ అహ్లావత్ (పాతాళ్‌లోక్2) |
| ఉత్తమ నటుడు (పాపులర్) | రాఘవ్ జ్యుయెల్ (గయారా గయారా) |
| ఉత్తమ నటి (క్రిటిక్స్) | నిమేషా సజయన్ (పోచర్) |
| ఉత్తమ నటి (పాపులర్) | అదితి రావ్ హైదరి (హీరామండి) |
| ఉత్తమ సహాయ నటుడు | రాహుల్ భట్ (బ్లాక్ వారెంట్) |
| ఉత్తమ సహాయ నటి | జ్యోతిక (డబ్బా కార్టెల్) |
| ఉత్తమ హాస్య నటుడు | నీరజ్ మాధవ్ (లవ్ అండర్ కన్‌స్ట్రక్షన్) |
| ఉత్తమ నటనా ప్రతిభ | అభిషేక్ కుమార్ (తలైవెట్టయాన్ పాలయం) |
| ఉత్తమ నటనా ప్రతిభ | పత్రలేఖ (ఐసీ 814) |

## స్పెషల్ అవార్డ్స్

| | |
|---|---|
| ఉత్తమ టాక్ షో వ్యాఖ్యాత | రానా దగ్గుబాటి (ది రానా టాక్ షో) |
| ఉత్తమ రియాల్టీ షో | ది ఫ్యాబులస్ లైవ్స్ వర్సెస్ బాలీవుడ్ వైవ్స్ |
| ఉత్తమ నాన్ స్క్రిప్ట్ షో | షార్క్ ట్యాంక్ |
| ట్రయల్ బ్లేజర్ ఆఫ్ ది ఇయర్ | శ్రీమురళి (బఘీర) |
| బహుముఖ ప్రదర్శనా నటి | కని కుశ్రుతి (గర్ల్స్ విల్ బి గర్ల్స్, పోచర్, తలైమలై సెయ్యలాగమ్) |
| బహుముఖ ప్రదర్శనా నటుడు | సిద్ధాంత్ గుప్త (ఫ్రీడమ్ ఎట్ మిడ్ నైట్, బ్లాక్ వారెంట్) |
| ఉత్తమ డాక్యుమెంటరీ సిరీస్ | ది రోషన్స్ |
| పయనీర్ కంట్రిబ్యూషన్స్ టు న్యూ వేవ్ సినిమా | అశ్విన్ పునీత్ రాజ్‌కుమార్ |
| ప్రామిసింగ్ నటి | హినా ఖాన్ (గృహలక్ష్మి) |
| ఉత్తమ పరిచయ వెబ్‌సిరీస్ నటి | వేదిక (యక్షిణి) |
| ప్రామిసింగ్ నటుడు | అపరశక్తి ఖురానా (బెర్లిన్) |
| రైజింగ్ స్టార్ ఆఫ్ ది ఇయర్ | అవనీత్ కౌర్ (పార్టీ టిల్ ఐ డై) |
| ట్రయల్ బ్లేజర్ ఆఫ్ ది ఇయర్ | దివ్య దత్ (శర్మజీ కా బేటి, బండిష్ బండిట్స్2) |





## ఓటీటీ చిత్రాలకు దక్కిన అవార్డులివే!

| | |
|---|---|
| ఉత్తమ చిత్రం | గర్ల్స్ విల్ బి గర్ల్స్ (అలీ ఫజల్ అండ్ రిచా చద్దా) |
| ఉత్తమ దర్శకుడు (ఫిల్మ్) | : ఇంతియాజ్ అలీ (అమర్ సింగ్ చంకీలా) |
| ఉత్తమ నటుడు (పాపులర్) | మనోజ్ బాజ్‌పాయ్ (డిస్పాచ్) |
| ఉత్తమ నటుడు (క్రిటిక్స్) | అనుపమ్ ఖేర్ (విజయ్ 69, ది సిగ్నేచర్) |
| ఉత్తమ నటి (పాపులర్) | కాజోల్ (దోపత్తి) |
| ఉత్తమ నటి (క్రిటిక్స్) | పార్వతి తిరువోత్తు (మనోరథంగళ్) |
| ఉత్తమ విలన్ | సన్నీ కౌశల్ (ఫిర్ ఆయే హసీనా దిల్‌రుబా) |
| ఉత్తమ హాస్యనటి | ప్రియమణి (భామాకలాపం 2) |
| ఉత్తమ నటనా ప్రతిభ | అవినాష్ తివారి (ది మెహతా బాయ్స్) |
| ఉత్తమ నటనా ప్రతిభ | షాలినీ పాండే (మహరాజ్) |



# 500 మందితో అదిరిపోయే డ్యాన్స్

చిత్రపరిశ్రమకు వచ్చి రెండు దశాబ్దాలు గడిచినా.. ఆకర్షించే అందం, నటనతో అగ్రతారల సరసన అవకాశాల్ని అందుకుంటూ జోరు చూపిస్తోంది కథానాయిక త్రిష. ఆమె, సూర్య జోడీగా 'సూర్య 45'(వర్కింగ్ టైటిల్)అనే చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఆర్జే బాలాజీ దర్శకుడు. ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ఇందులో భాగంగానే 500 మంది డ్యాన్సర్లతో ఓ అదిరిపోయే పాటను చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓ భారీ సెట్‌లో జానపద నేపథ్యంలో రూపొందుతున్న ఈ గీతాన్ని తీర్చిదిద్దనున్నట్లు సమాచారం. చాలా ఏళ్ల తర్వాత కలిసి ప్రేక్షకుల ముందుకు రాబోతున్న సూర్య, త్రిషల జంట ఈ పాటకు ప్రధాన ఆకర్షణగా ఉండనుందని చిత్ర వర్గాలు తెలిపాయి. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌ను డ్రీమ్ వారియర్ పిక్చర్స్ పతాకంపై ఎస్‌ఆర్ ప్రకాశ్ బాబు, ఎస్‌ఆర్ ప్రభు సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.